Regd. No. H/NL 18

ఏడ్రపతి 50 పైసలు

శుక్రవారం 17-2-1978

పత్రికాలాంపాటు వదిలపరదుకునేందుకు
జెరాక్స్ (ఫోటోస్టెట్)
ఈ యంత్రంతో కాపి చేయబడిన
పత్రాలకు
అటెస్టేషన్ అవసరంలేదు.
ఫోన్ : 649
డి. సి. హరిబాబు
16/269, కొన్నంగర్తవారి పిది
నెల్లూరు-1.

ప్రజాశక్తి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 7

కేవలం రూ. 100 మాత్రం!
(వన్నులు అదనం) వెళ్ళండి
సింగర్/మెర్రిట్
కుట్టు మిషన్ పొందండి.
—సింగర్ ఆథరైజ్డ్ డీలర్స్—
M/s. కస్తూరి
ఎంటర్ ప్రైజెస్
కిల్లా కోర్టు ఎదురుగా
నెల్లూరు.

పెద్దప్రాణాలకే మోసం

తీవ్రమైనపోటీల్లో నాయకులు

కాండంత రగంపిసి తుమ్మికిగవడం పాడాదని వెంకటిగిరి నాయకులామణి. రాష్ట్రంలో జనతాపార్టీ పరిస్థితి ఇంచుమించు అట్టాతయారవుతుందా అనే సందేహం వాయకులనీ వేధిస్తున్నట్టుంది. వాపును బలుపుగా భ్రమించి బ్రహ్మాండమైన ఆచరనాలు వేసుకొన్నారువారు. మేనిపొరాలు గర్వించుకొని అధికారానికి నిచ్చెనలేశారు. కాని ఎన్నికలరంగంలో దిగినతర్వాత ఆ పొధం కూలిపోవడం ప్రారంభించినట్టుంది. దిగితేకాని లోతు తెలియదన్నట్టుంది జనతా పరిస్థితి.

ఎన్నికలగడువు సమీపించేకొద్దీ జనతా నాయకుల్లో అందోళన ఏర్పడుతున్నట్టుంది. కేంద్రనాయకులందరూ ఈ ఎన్నికలపైన దృష్టి కేంద్రీకరిస్తున్నారు. నాయకులదరూ రాష్ట్రంమీద దాడిచేస్తున్నారు; అన్నిరకాల బలాలూ సమకరిస్తున్నారు.

మా హైదరాబాదు ప్రత్యేక విలేఖరి

ఎన్నికల ప్రచారానికే వచ్చిపోయే నాయకులసంగతి ఒకటుంటి, గుజరాత్ మాజీముఖ్యమంత్రి, ఇప్పుడు ప్రధాని మొరార్జీకి అత్యంత సన్నిహితుడూ అయిన జనతానాయకుడు చిమన్‌భాయి పటేల్ హైదరాబాదులోనే కొంత ప్రత్యేకత ఉంది. ఉగ్గకరారుగదా మహాత్ములు! హైదరాబాదులో గుజరాతీధనికులు చాలా మందివున్నారు. ద్రాక్షతోటల్లో కోట్లు పడగలెత్తినగుజరాతీబనియాలు లేకపోలేదు. చిమన్‌భాయి పటేల్‌గారు వారినందర్నీ పరామర్శించివెళ్ళారు.

ఇన్నిప్రయత్నాలు ఇంత పకడ్బందీగా జరుగుతున్నా జనతానాయకుల్లో ధైర్యం కానరావడంలేదు. అదేవిత్రం! ఇందిరాకాంగ్రెసు పెట్టుంటిఅంతా ఇందిరాగాంధి ఇమేజ్. దాన్నే జూదంలోమాదిరి ఒడ్డుతున్నారు. కానుకాంగ్రెసు నిస్పృహతో పోరాడుతూంది. ఇందిరాగాంధి సభలకు

—కొరవ 10వ పేజీలో

"పదకొండుసీట్లూ ఇందిరాకాంగ్రెస్‌కే!"

—జనార్దనరెడ్డి

"నెల్లూరుజిల్లాలోని పదకొండు శాసనసభ స్థానాలూ మాకే వస్తాయి" అని దృఢంగా అన్నాడు, జిల్లాలో ఎలక్షన్ టీఫ్‌గా పిసిసి చే నియమింపబడిన శ్రీ ఎన్ జనార్దనరెడ్డి. జిల్లాలో దట్టంగా అలముకొనివున్న ఇందిరా అనుకూలవాతావరణాన్ని బట్టి కాసిదిధంగా చెప్పగలుగుతున్నానని జనార్దనరెడ్డి అన్నాడు.

హైదరాబాదు విలేఖరులతో ఏడు స్థానాలువస్తాయని చెప్పావుగదా, ఇప్పుడు పదకొండుకు పెంచావేమిటని అడిగితే, జనార్దనరెడ్డి ఇట్లా సమాధానంచెప్పాడు: "అప్పుడుకూడా ఏడేవస్తాయని నేనుచెప్పలేదు. ఆనాటికి అద్భుతంగా ఏదువస్తాయన్నాను; కొరవనాలుగుకూడా వచ్చే అవకాశముందని చెప్పాను. వత్రికల్లో నా ప్రకటన పూర్తిగారాలేదు."

ఇందిరాకాంగ్రెస్ 'స్వీప్' చేయడమో, లేక పూర్తిగా తుడిచిపెట్టుకపోవడమో జరుగుతుందికాని, మధ్యేమార్గంగా వుండదని తానామధ్య ఢిల్లీలోచెప్పానని, అప్పటి ఇప్పుడు తమపార్టీ 'స్వీప్' చేయబోతున్నదని జనార్దనరెడ్డి వెలిబుచ్చాడు.

ఆయన అంచనాప్రకారం పదోపదకొండో స్థానాలొస్తే, జనార్దనరెడ్డి నాయకత్వానికి పెద్దదెబ్బే అవుతుంది. ★

అల్లూరు నియోజక వర్గం

ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థి

జి. సుందరరామయ్య B.E. కే



ఇందిరాగాంధి - సుందరరామయ్య

మీ ఓటు



హస్తంగుర్తు మీదనే మీముద్ర

"నేను ఇందిరమ్మ అధికారంలో వుండగా ఆమెపార్టీలో చేరలేదు. ఆమె కార్యక్రమంపట్లవున్న ప్రగాఢ విశ్వాసం వల్లనే ఆమె పదవిలో లేనప్పుడు చేరాను. ఆమె కార్యక్రమ విజయానికి చిత్తశుద్ధితో కృషిచేస్తాను"

..దగదర్తి సభలో ఒకప్రశ్నకు
సుందరరామయ్య సమాధానం.

రాష్ట్రంలో ఏపార్టీ స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పరచగలుగుతుంది?

- **జనతాపార్టీమీద ప్రజలకుండిన మోజు సడలిపోయింది!**
- **బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్‌కు మిగిలింది అభ్యర్థుల వ్యక్తిగతబలమే!**
- **ఇం. కాం. కువున్న ఏకైక అనుకూలత ఇందిర చండమారుతమే!**

రాష్ట్రంలో ఏ పార్టీకి ఎన్నిస్థానాలు వస్తాయి అనే విషయంలో నాయకులు చేస్తున్న ప్రకటనలు చదువుతుంటే నవ్వు వస్తుంది. కాంగ్రెస్‌కు సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుచేసే బలం వస్తుందని ముఖ్యమంత్రి వెంగళరావు అంటున్నారు. రాష్ట్రంలో జనతాపార్టీ ప్రభంజనంగా వీస్తున్నదని శ్రీ గ్రామ ప్రకాశం ప్రకటిస్తున్నారు. రాష్ట్రం ఇందిరా కాంగ్రెస్ నాయకులు... రెడ్డి తమపార్టీకి 180 స్థానాలు వస్తాయని అంచనా వేస్తున్నారు.

ఎవరికి ఎన్ని స్థానాలొస్తాయో ఎవరైనా ప్రచారం కోసం ప్రకటించుకోవలసిందేకాని, అంచనా వేయగల స్పష్టమైన పరిస్థితిమాత్రంలేదు. పెద్ద ఎవర్నైనా అన్నా లిస్టు కుల్దీప్‌నయ్యర్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) మాత్రం ఎవ్వరికీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే బలం రాకపోవచ్చునంటున్నారు. మరో పెద్ద జర్నలిస్టు జి. కె. రెడ్డి (హిందూ) ఇదే ధోరణికో వ్యాఖ్యానిస్తున్నారు; మిశ్రమ ప్రభుత్వ స్థాపనా సమస్యలనుగూర్చి ఆయన చర్చిస్తున్నారు. అంటే ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయో అంచనావేయలేని అయోమయస్థితి అలముకొని వున్నదని వారి భావమన్నమాట.

సీట్ల సంగతి ఎట్లున్నా, ఒక్క సంగతి మాత్రం స్పష్టంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో జనతాగాలి లేనే లేదు; గతపార్లమెంటు ఎన్నికలలో తగిలి తగలనట్లు, కనపడి కనపడనట్లుండిన ఇందిరాగాలి ఈసారి చండమారుతంగా వీస్తున్నది. ఇది నగ్నసత్యాలు. ఇక బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్‌కు గాలిలేదు ధూళిలేదు. ఆపార్టీ అభ్యర్థులు పేరు, డబ్బు, పలుకుబడిగలవారు కాబట్టి, వారి ఎన్నికమీద ఆధారపడి వుంటుంది ఆపార్టీ బలం.

ఆంధ్రలో నేడు జనతాపార్టీ పరిస్థితి చూస్తే, సంవత్సరకం తిరక్కముందే, ప్రజల దృష్టిలో ఇంత పలచనై పోయిందేమిటి అనిపిస్తుంది. 1977 లోక్‌సభ ఎన్నికల సమయంలో జనతా పట్ల ప్రజల్లోవుండినమోజు, పట్టుదల ఈనాడు పూర్తిగా సడలిపోయ్యాయి. గత పర్యాయము విద్యావంతులు, రైతు, ఉద్యోగి... ఆ వర్గాలవారంతా జనతాకు పిచ్చిగా ఓటేశారు. ఈనాడు ఆ అభిమానం, అనురక్తి కనపడదు. పైగా ఆ పార్టీ అంటే శలిక భావం గాఢంగా ఏర్పడివుంది. దానికి అనేక కారణాలుండవచ్చు. కాని ముఖ్యంగా ప్రజల ఆశలను నెరవేర్చలేకపోవడం, మార్పును చూపలేకపోవడం ప్రధాన కారణంగా వుంటుంది. ఎమర్జెన్సీ నినాదం పాతబడి పోవడం మరొక కారణం. అన్నిటికీమించి, ఈ ఎన్నికలలో ఆపార్టీ అవలంబించిన అవకాశ వాద విధానం విద్యావంతులు, మధ్యతరగతి వారిలో రోత కల్గించింది. అంతకుముందే అది పంచకూళ్ళ కషాయం; ఇప్పుడు అసంతృప్త, అవకాశవాద కాంగ్రెస్‌వారిని చేర్చుకొని, కాంగ్రెస్‌కు మూడవరూపంగా అది అవతారమెత్తింది. జనతాపార్టీని ప్రత్యేకంగా అభిమానించవలసిన అవసరంలేదనే అభిప్రాయం కల్గకమేకాదు, దానిపట్ల వైముఖ్యంకూడా ఏర్పడింది. జనతాపార్టీపట్ల ప్రజల్లో వచ్చినమార్పును నెల్లూరు నియోజకవర్గంలో స్పష్టంగా చూడవచ్చు. అటువంటిది జనతా ప్రభంజనం వీస్తున్నదని ఢిల్లీ మంత్రి అనడం హాస్యాస్పదంగా వుండదూ?

ముఖ్యమంత్రి వెంగళరావు మొదట్నే పొరపాటు చేశాడు. పేదవాళ్ళకు సహాయమంతా జరిగింది తన చేతులమీదుగాగదా, అందువల్ల పేదవాళ్లు తనను బలపరుస్తారు గాని, ఇందిరాగాంధీకేంది అని ఆయన నిర్లక్ష్యంగా భావించాడు. తానుండగా, తన కాంగ్రెస్‌కు లోటులేదనుకున్నాడు. అంతా తన మహిమేననుకున్నాడు. ఆ అభిప్రాయం అహంకారపూరిత మైనదని, అవాస్తవికమైనదని ఇప్పుడు గ్రహింపుకు వచ్చివుండాలి. జరిగింది వెంగళరావు హయాంలోననేది నిజమే; కాని ప్రజలు ఆవిధంగా అనుకోవడంలేదు అంతా ఆ అమ్మ దలమేనని పేదప్రజలగుడ్డినమ్మకం. వారి మనసుల్లో లోతుగా నాటుకున్న ఆ అభిప్రాయాన్ని మార్చడం బ్రహ్మతరం కూడాకాదు. అసదారంతో బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్, హరిజన గిరిజనాదులకు...

మా పరిశీలకుడు

ఒక్కరినీ దీర్చడం అసంభవం. బ్రహ్మానందరెడ్డిగారి ఎన్నికల ప్రచారమంతా దానిమీదనే కేంద్రీకృతమవుతున్నది. వారి జనులకు చేసింది ఇందిరాగాంధీకాదు, కాంగ్రెసుసంస్థ అని ఆయన నొక్కినొక్కి చెప్తున్నారు. ఆ మాటలు చెవిటిముందు శంఖానిన ట్లే అయ్యాయి! ఎమర్జెన్సీకి, ఆ అత్యాచారాలద్వారా కాంగ్రెసు పతనానికి కారకురాలు ఇందిరాగాంధీయేనని ప్రజలలో ఆమెపట్ల వ్యతిరేకత రేకెత్తించదలిస్తే, అదీ వుపయోగపడలేదు. పైగా ఆ ప్రచారం వారికే శిప్పికొడుతున్నది. ఎమర్జెన్సీకి మీరు బాధ్యులుకారాఅని ప్రశ్నిస్తూ, గలభాచేసి వదులుతున్నారు. నెల్లూరు

—కొరవ 16వ పేజీలో

లియో ఫైనాన్స్ & చిట్ ఫండ్స్ [ప్రై] లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు 80. పేటర్స్‌రోడ్డు, రాయపేట, మద్రాసు-600014.

డబ్బుకోసమేనా మీచింత. దగ్గరలో ఉన్నది "లియో" సంస్థ

మీ ఆదాయమునకు అనువైన పొదుపు పథకము.

★ సురక్షితమైన పెట్టుబడి ★ క్రమబద్ధ మైన స్థిరత్వము ★ లాభముతోకూడిన రాబడి

లియో ఫైనాన్స్ అండ్ చిట్‌ఫండ్స్ (ప్రై) లిమిటెడ్ - నెల్లూరు బ్రాంచినందు

ఈక్రింద తెలుపబడిన క్రొత్త గ్రూపులు ప్రారంభించుచున్నామని సంతోషపూర్వకముగా తెల్పుచున్నాము.

గ్రూపు నెం.	చిట్ విలువ	నెలసరి చందా	మొత్తం చందాదారులు	వాయిదాలు
L N R	50,000	1000	50	50
L N Q	25.000	500	50	50
L N I	20 000	500	40	40
L N A	10 000	400	25	25
L N B	5 000	200	25	25

N B. నెల్లూరు బ్రాంచినందు ఏజెంట్లుగా పనిచేయుటకు నెలసరి జీతము మరియు కమీషను పద్ధతులపై ఉత్సాహవంతులైన యువతీ యువకులనుండి దరఖాస్తులు కోరుచున్నాము.

దూరప్రదేశాలకు చేరుకోబోవు గొప్పసంస్థ. మీ ఔన్నత్యమును కోరే మీమిత్రుడు "లియో"

వివరములకు: లియో ఫైనాన్స్ & చిట్‌ఫండ్స్ (ప్రై) లిమిటెడ్,
19C ట్రంకురోడ్డు. ఫోన్: 1834. నెల్లూరు—524001.

పి. సి. ప్రసాద్‌రెడ్డి B. A.,
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్.

మీర్ రజాఅలీ,
మేనేజింగు డైరెక్టరు.

డైరెక్టర్స్. పి. శ్రీనివాసులురెడ్డి M. B. B S. మీర్ పిదాఅలీ.

బ్రాంచీలు: (1) హైదరాబాదు. (2) గుంటూరు. (3) ఖమ్మం. (4) కాకినాడ. (5) భీమవరం. (6) ఒంగోలు.
(7) ఏలూరు. (8) విజయవాడ. (9) విశాఖపట్నం. (10) బరంపురం (ఒరిస్సా). (11) కటక్ (ఒరిస్సా) (12) రాజమండ్రి (త్వరలో)

ఎన్నికలు - ప్రజలు

పోలింగ్ ఇక వారం రోజులే వుంది. ఎలక్షన్ జ్వరం తీవ్రమైంది; రాగలబోయే రోజులలో అది తీవ్రతరమవుతుంది. 25 తేది సాయంత్రానికల్లా 'నార్మల్' కు వచ్చేస్తుంది!

ఈసారి ఎలక్షన్ ప్రచారంలోనే మార్పువుంది. గత లోక్‌సభ ఎన్నికలలో కూడా ఇంతేననుకోండి. కాని లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో వున్న తేడానుబట్టి, ప్రచారం కొత్తపోకడ పోవాలి. సభలు చాల పరిమితం, ఉత్తర దేశపుపార్టీ అనే మచ్చను పోగొట్టుకో డానికి జనతా మంత్రులు, నాయకులు మిడతలదండువలె రాష్ట్రంమీద పడడం తప్పితే, బహిరంగసభలు చాల తక్కువే అనాలి. పూర్వం పూటకిపోయి, ఊరిపెద్దలను కలసుకొనివస్తే, ఇక ఆ గ్రామంలో ఎలక్షన్ పని ముగిసినట్లేవుండేది, అభ్యర్థి మళ్ళీ ఆ గ్రామానికి పోవలసిన అవసరం లేకుండేది. కొందరభ్యర్థులైతే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలూ తిరిగేవారుకూడాకాదు. ఇప్పుడట్లాకాదు, దళారి పద్ధతి పోయింది; ఒకరుచెప్తే ఇంకొకరు ఓటు చేసే పరిస్థితి పోయింది; అభ్యర్థి అనేవాడు ప్రతిగ్రామం, ప్రతిఇల్లు తిరగవలసిన అవసరం కలిగింది, ప్రతిఓటరును కలసుకోవలసిన అగత్యం ఏర్పడింది.

దీన్నిబట్టికంటే విప్లవాత్మకమైన మార్పు, ఊరుకంటే హరిజన, గిరిజన వాడలు ప్రాధాన్యం వహించడం. ఇంతేకాదు; తల్లక్రిందులైపోయిన మరోమామూలు, డబ్బు కూడ చెల్లనేరకుండా పోయింది; నోటుకు ఓటును మార్చుకోవద్దనే ఆశ అడుగంటింది. వసప్రజాస్వామ్యం, మన ఎన్నికలు ఆరోగ్యవంతంగా మార్పు చెందుతున్నాయనడానికి ఇవి కొన్ని నిదర్శనాలు.

ఓటర్ల దృష్టిలోకూడా బ్రహ్మాండమైన మార్పు వచ్చింది; వాళ్ళు పరిణత మనస్కులైనారు. ఎన్నికలంటే వినోదకాదని, ఎవరిపోకడని; తమ శ్రేయస్సు, భవిష్యత్తు వాటిమీద ఆధారపడివున్నాయని, అందువల్ల తాము ఎన్నికలలో వరాయి వారంకామని, భాగస్వాములమనే గ్రహింపు, చైతన్యం వారిలో పూర్తిగా ఏర్పడ్డాయి. తమ హక్కులు, అభిమతాలను ఎన్నికలద్వారా ప్రతిఫలింపచేసుకోవాలనేకాంక్ష, తపన ఎక్కువైనాయి. ఎవరు తమహితులో, శ్రేయోభిలాషులో, ఎవరు కాదో వారు తెలుసుకోగలుగుతున్నారు; ఎన్ని ఇబ్బందులెదురైనా, ఎందరు మొగమోటపెట్టినా, ఎన్ని ఒత్తిడులొచ్చినా వారు తమమార్గాన్నుండి అటు ఇటు తొలగడంలేదు. ఓటు తమ రక్షణకు ఒక ఆయుధంగా ప్రతిఒక్కరు పరిగణిస్తున్నారు.

ఉత్తర హిందుస్థానంలో, గత సంవత్సరం జరిగిన ఓట్ల యుద్ధానికి, అది సాధించిన విజయానికి; ఇప్పుడు దక్షిణదేశంలో, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో జరగబోతున్న ఓట్ల సమరానికి, దాని లక్ష్యానికి తేడావుంది. ఎమర్జెన్సీ, దాని వర్యవసానంగా ప్రజలనుభవించిన బాధలకు అది నిరసనఓటు, ఆగ్రహపు తీర్పు. ఇది ఒకవిధంగా సమాజంలోని ధనిక, నిర్ధనిక వర్గాలమధ్య శాంతియుతమైన మౌనసంఘర్షణ; వివిధ వర్గాల

జనాభిప్రాయం

ప్రజలు తమ హితైషిగా తమ విశ్వాసం ఏ రాజకీయపార్టీమీద, ఏ నాయకుని మీద వుందో స్పష్టీకరించే తీర్పు. మన ప్రజలు అటు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, ఇటు సంఘంలో తమ స్థానాన్ని నిలబెట్టుకునేస్థితికివచ్చారు. ఈ పరిణామం ప్రతిఒక్కరికి మహదానందాన్ని కల్గించి తీరుతుంది. ★

రాజకీయవాదులపైన్నే నమ్మకం నశించింది!

రాష్ట్ర శాసనసభకు జరగబోతున్న ఎన్నికల్లో ఒక ముఖ్యవిశేషం - ఏఅభ్యర్థిమీదా ఓటర్లకు నమ్మకం లేకపోవడం. ముప్పయ్యేళ్ళలో మనదేశ రాజకీయ పరిస్థితి ఈదుర్దశకు దిగజారిందంటే అందుకు

జనవాణి

ప్రధానకారణం రాజకీయవాదులే. రాజకీయాలంటే పదవి, అధికారం. దానికోసం ఎన్ని జిత్తులయినా పడవడం, ఏ గడ్డి అయినా కరవడం కాంగ్రెసువారు ఏర్పరచిన మానా, వారివల్లనే రాజకీయాలీనాడు ఇంతగా కలుషితమైపోయాయి; రాజకీయవాదులు అవహేళనపాలవుతున్నారు.

ఎన్నికల్లో టికెట్టువచ్చేంతవరకు ఎవరు ఏపార్టీయో వారికే తెలియదు. జనతాను, అది కాకపోతే కాంగ్రెసును, అక్కడకూడా దొరక్కపోతే ఇందిరా కాంగ్రెసుకు- ఇట్లా రైల్లో సీటుకోసం ప్రతిపెట్టెవద్దకూ పరుగులెత్తినట్టు. టికెట్టుకోసం ఎగబడ్డారు. జనం ఏమనుకు టారోననే భయంకూడాలేదు! ఏదోఒకవిధంగా, ఎక్కడోఓ చోట ఇంత స్థలం సంపాదించుకొని సైకరాజౌను చేరితే, ఆ తర్వాత అన్నిపాపాలూ వాటంతటవే హరించుకుపోతాయి; ఎంతటి అవినీతిపరులైనా అధికారంలోకి వచ్చిన తర్వాత పూజనీయులైపోతారని వీరి నమ్మిక. వారి చుట్టూచేరే స్వార్థపరులూ, వందిమాగధులూ అటువంటి నమ్మకాన్ని కల్గిస్తున్నారు మరి!

ఇక రాజకీయాలు బాగుపడ్డాయని ఎట్లాఅనుకోవాలి? ఒకపార్టీ అభ్యర్థికి వేసే ఓటు ఆ పార్టీకే చెందుతుందన్న గ్యారంటీ లేకపోయింది; రేపు ఎన్నికైన తర్వాత ఆ వ్యక్తి ఏపార్టీలోకి ఫిరాయింపబోతాడో తెలియనందువల్ల ఈ ఎన్నికలపట్ల చాలామంది అనాసక్తులవుతున్నారు.

నెల్లూరు — ఎస్. సుధాకరం

నియోజకవర్గాల సర్వే

నెల్లూరు, అల్లూరు, సర్వేపల్లి నియోజకవర్గాల సర్వే (ఫిబ్రవరి 10)లో మీరు అనుసరించిన నిష్పాక్షిక నీతికవైఖరి ప్రశంసనీయం. జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దాన్నే నమ్ముకొని, ఎన్నికష్టాలు అవాంతరాలు ఎదురైనా నిలబడిన నిజాయితీపరులను అడుగుకుత్రోసి, అవకాశవాదులకు, భజంత్రీలు వాయించేవారికి ప్రాధాన్యమివ్వడం అనేకమంది జనతాభిమానులకు నిరాశకల్గించినమాట యథార్థం.

నిరుపేదల కాలవాలమైన ఈ దేశంలో ప్రజాప్రతినిధులుగా దాదాపు అందరూ ధనికస్వాములే ఎన్నికవుతున్నారు. ఎన్నికల్లో శక్తివున్నా, వారికన్నా ఎప్పుడూ స్వలాభం మీదనే, స్వవర్గప్రయోజనంమీదనే! అది అవర్గనైజం. దీనివల్లనే ఎన్నికలు సామాన్యుడికి అందుబాటుకాకుండా పోతున్నాయి.

నిన్నమొన్నటివాకా ఇందిరాగాంధీని బలపరుస్తూ, జనతాను విమర్శిస్తుండిన వారిని ఇప్పుడు జనతాలో చేర్చుకోవడమే

మేము - మీరు

గాక వారంతా పదవులకు రాజీనామా లివ్వడంత్యాగమేగదా-అని జగ్జీవన్‌రాం సమర్థించడం హాస్యాస్పదంగా ఉంది. ఊడిపోయేపదవులకు రాజీనామా యివ్వడమే త్యాగమైతే, దానివెనుక దాగిన స్వార్థం దానికి పదితల!

కావలి — ఎం.డి. ఖాదర్‌హుస్సేన్ ★

రాపూరు నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి!

ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి

వెంకటరత్నంనాయుడికే మీ ఓటు

ఇందిరా కాంగ్రెసును బలపరచండి!



"హస్తం" గుర్తుకే ఓటు వేయండి!



1972 ఎన్నికలలో బలవత్తరమైన శక్తులను ఎదిరించి మనం శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడుగారిని మన శాసనసభ్యుడుగా ఎన్నుకోగలిగాము. మనం వారిమీద వుంచిన విశ్వాసాన్ని, గౌరవాన్ని వారు వమ్ముచేయలేదు. నిలకడ, నిజాయితీతోకూడిన తన పరిశుద్ధ వర్తనతో తాను మంచిపేరు తెచ్చుకోవడమేకాకుండా, వారు ప్రాతినిధ్యం వహించిన మన నియోజకవర్గానికి, మనకు కూడా కీర్తిని చేకూర్చారు. నాయుడుగారు ఈ ఆరేళ్ళలో చిన్న పెద్ద అందరికి అందుబాటులో వుంటూ, నిరంతరం నియోజకవర్గ ప్రజాసమస్యలలో నిమగ్నమవుతూ, ఎనలేని సేవచేశారు. నిజమైన ప్రజా ప్రతినిధి అనిపించుకున్నారు.



వెంకటరత్నంనాయుడుగారు ఈసారి సామాన్య ప్రజల ఆశాజ్యోతి అయిన శ్రీమతి ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు మనం ద్విగుణీకృతోత్సాహంతో పనిచేసి, మునుపటికంటే ఎక్కువ మెజారిటీతో వెంకటరత్నంనాయుడుగారికి అఖండ విజయం చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

పోలింగ్ తేది: 25—2—78

Space Donated by;
Sri M. Rajarami Reddy, Cherlopalli

Phone : 990 P. P.

ఇండియన్ ఖాదీ సెంటర్

క్రొత్తగా ప్రారంభింపబడిన ఇండియన్ ఖాదీ సెంటర్

ట్రంకురోడ్డు - నెల్లూరు

మావద్ద అన్నిరకములైన

పాలూ శుద్ధఖద్దరు దోవతులు, ఎం. ఎల్. ఎ వెండి జరీపేటు ధోవతులు, [illegible] షర్టింగులు, నాణ్యమైన ఖద్దరు ప్యూర్ సిల్కు షర్టింగులు, మరెన్నో [illegible] ధరలకు లభించును.

— ఖాదీ [illegible] ప్యాంట్సు, షర్టింగ్సు మా ప్రత్యేకత —

[illegible] లభించును. దయచేసి మా షాపుకు విచ్చేయండి.

ఇస్కపల్లి గ్రామపంచాయతి కార్యాలయము

వేలం ప్రకటన

తే 7-2-1978 ది

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, ఇస్కపల్లి గ్రామపంచాయతి సర్పంచ్ గారిచే [illegible] ఈ దిగువ [illegible] 1979-79 సంవత్సరమునకు తే 28-2-1978 ది మంగళవారం ఉదయం 10 గంటలకు పంచాయతి కార్యాలయమువద్ద బహిరంగముగా వేలం వేయబడును. వేలమునకు సంబంధించిన షరతులు [illegible] పంచాయతీ కార్యాలయములో అడిగి తెలిసికొనవచ్చును.

వ నెం	వివరములు	ధరావత్తు
1)	[illegible] 1978-79 సంవత్సరమునకు [illegible] వసూలు చేయు హక్కు	రు 60-00
2)	[illegible] 1978-79 సంవత్సరమునకు గుంటలలో చేపలు [illegible] పట్టుకొను హక్కు (తే 1-4-78 ది నుండి తే 31-6-78 ది వరకు) ప్రతి గుంటకు	రు 5-00
3)	[illegible] పాత న్యూస్ పేపర్లు	రు 5-00

కె. నాగేశ్వరరావు
సర్పంచ్ - ఇస్కపల్లి గ్రామపంచాయతి

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, మధ్యవతివారివీధి, డోర్ నెంబరు 149/18 కు గల యిల్లు అమ్మబడును.

— వివరములకు —

డా. పి. ఎస్. రంగారావు
డోర్ నెం 15/281
బృందావనం - నెల్లూరు.

వెంకటగిరి డి. ము. కోర్టులో

O. S. 89/77

బోడిదర్ల సుబ్బయ్య —వాది

Vs

బోడిగల కృష్ణయ్య అండ్ 7 వగైరాలు —ప్రతివాదులు

6వ ప్రతివాది యల్లాపి నాగరాజా S/o పెల్లయ్య, 7వ ప్రతివాది యల్లాపి పుష్పమ్మ D/o శివయ్య, 8 వ ప్రతివాది పైడి గోవర్ధనం S/o వీరాస్వామి అనువారలకు,

— ఆక్షేపణ నోటీసు —

పై నెంబరు కేసులో వాది మీమీద పార్టీషను నిమిత్తం దావా దాఖలు చేసియున్నది. మీకు దావానోటీసు నిమిత్తము తే 4-3-78 కి వాయిదా వేసివున్నారు. అదినం పై కోర్టుముందు పగలు 01 గం. హాజరయి మీకు ఆక్షేపణలున్నయెడల తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

—వి. వీరాస్వామినాయుడు,
వాదితరపు అడ్వకేటు

కడురు ఆడితే కరువేలేదు

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం తరువాత చేనేతపరిశ్రమ అత్యధిక సంఖ్యాకులకు జీవనోపాధి కలగజేస్తున్నది. కోస్తాజిల్లాలలోని తుఫాను బాధిత ప్రాంతాలలో సర్వస్వం కోల్పోయిన చేనేత పనివారు జీవనరంగంలో నిలదొక్కుకొని, దేశవిదేశాల ఆదరాభిమానాలు పొందిన రకరకాల, రంగురంగుల వస్త్రాలు మళ్ళీ తయారు చేయడానికి వీలుగా వారికి రాష్ట్రప్రభుత్వం భారీఎత్తున సహాయం అందజేస్తుంది.

తుఫానుకు గురైన చేనేత కార్మికులు ఒక్కొక్కరికి మగ్గాల మరమ్మతుకు 150 రూపాయల వంతున యివ్వడంతోపాటు, 100 రూపాయల విలువగల మాలు సరఫరా చేస్తారు. ఈ సహాయం కృష్ణాజిల్లాలోని దివి, బందరు తాలూకాల విషయంలో 75 శాతం సబ్సిడీ, మిగతా 25 శాతం ఋణంగాను; తుఫానుకు గురైన ఇతర జిల్లాల విషయంలో 50 శాతం సబ్సిడీ, 50 శాతం ఋణంగాను; శ్రీకాకుళం జిల్లా శారదానది వరదలకు గురైన గ్రామాల విషయంలో 75 శాతం సబ్సిడీగాను యిస్తారు.

తుఫాను పీడిత ప్రాంతాలకు చెందిన చేనేత పనివారికి సహాయంలో భాగంగా 1.62 కోట్లు రూపాయలు మంజూరు చేశారు.

చేటు కలగజేసినా కడలితరంగం
చిరకాలం వర్ధిల్లాలి చేనేతరంగం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితము,

—84/77-78.

కృష్ణ ప్రత్తి
ఫౌండేషన్ విత్తనం

వ్యవసాయశాఖ ప్రత్తి విభాగం వారు తయారుచేయించిన కృష్ణాప్రత్తి(ఎ.సి 122) ఫౌండేషన్ విత్తనం రైతులకు మేము సరఫరా చేయగలము. వ్యాపార దృక్పథంతో కాక, రైతులకు స్వచ్ఛమైన విత్తనాలు సరఫరాచేయాలనే సేవాదృష్టితో ఈపనికి పూనుకున్నాము. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకో కోరుతున్నాము.

ఎం. అమరనాథరెడ్డి
శ్రీ రాఘవ విహార్
ట్రంకురోడ్డు - నెల్లూరు.
ఫోన్: 333

ఇల్లు అమ్మబడును

నెల్లూరు రంగనాయకులపేటలో డోర్ నెంబరు 8/228 గల మిద్దె యిల్లు అన్ని వసతులు కల్గినవి అమ్మబడును. 30 అంకణముల స్థలంలో 13 అంకణముల కట్టుబడి.

వివరములకు:
బుద్ది వెంకటకృష్ణయ్య
కోవూరు నెల్లూరు జిల్లా

కనిగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
కావలి సబ్‌కోర్టు
Sc. No. 479/1966
E. P. No. 35/76

శ్రీ వెంకట్రమణా వస్త్రాలయము Represented by its Proprietor
గంగిశెట్టి అబ్బారయ్య —వాది
వంకాయలపాటి నరసింహం —ప్రతివాది

యీ నెంబరున యిందు క్రింద వివరించిన షెడ్యూలు ఆస్తిని యీ కోర్టు ఎదుట 16-3-78 దిన యాలం జరుగును.

షెడ్యూలు

1) ఒంగోలు డి. యిలాకా, కనిగిరి సబ్ డి. లో చేరిన పెద అలవలపాడు గ్రామములో

నెం. 18 రు పట్టాదారులా సర్వే నెం. 98/400 యు 1-14 ట్లు లేక 0.462 హె. గల తోట భూమిలో యు 0-40 ట్లకు హద్దులు: [తూ] దారపునేని నాగమ్మ భూమి, [ద] బోయపాటి సుబ్బయ్య భూమి, [ప] పుద్దనేళ్ళ కాలువ భూమి, [ఉ] మాదారపు బసవయ్య భూమి యీ లోని యు 0-40 ట్లు లేక 0.162 హె గల తోటభూమి యీ భూమికి పారుదలయ్యే యేటికాలువలో, భూమి దామాషాగా బావి నీటి హక్కులు, బావి వొడ్డులు, కాల్వలు గట్టు వృక్షములు హక్కున్నూ

క్రయము రు 400-00
అమీనా క్రయము రు 425-00

2) డిటో గ్రామములో నెం. 13రు పట్టాదారులా సర్వే నెం 173/2 రు యు 2-56 ట్లు లేక 1.037 హె. గల తోట భూమిలో యు 0-60 ట్లు లేక 0.243 హె. తోటభూమికి హద్దులు: [తూ] కామినేని రామయ్య భూమి [ద] పాడు భూమి, [ప] రెన్నుపాటి మాలకొండయ్య భూమి [ఉ] మాదారపు బసవయ్య భూమి యీ లోని 0-60 ట్లు లేక 0.243 హె. గల తోటభూమికి యీ భూమికి పారుదలయ్యే యేటికాలువలో భూమి దామాషా బావి నీటి హక్కులు బావి వొడ్డులు, కాల్వలు గట్టు వృక్షములు హక్కున్నూ

క్రయము రు 600.00
అమీనా వాల్యు రు 625-00

—వి. వి. ఎల్. నారాయణరావు
అడ్వకేటు

In the Court of the Subordinate Judge Cuddapah
E. P. No. 37 of 1977
O S. No. 50 of 1973

National shoe Company a Regd partnership firm by its Managing partner B. Venkata Subramanyam —petitioner

Vs

1. Shahjahan Begum w/o S. M. Chiragoddin.
2. S. M. Chiragoddin S/o Abdumajid. Both are residing in 19/230 House street Cuddapah. —Respondents

Notice

పై నెంబరు ఇ. పి. లో యాలం షరతులు నిర్ణయించుటకు 24-2-78 న వాయిదావున్నది రెస్పాండెంట్లు పై కోర్టువారియెదుట 24-2-78న ఉదయం 11 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట ఎక్సపార్టీగా తీర్మానించబడును.

—శ్రీ బి. రాధాకృష్ణయ్య
—శ్రీ పి. [illegible] రెడ్డి
పిటిషనరు అడ్వకేట్లు

గూడూరు డి. ము. కోర్టులో
O S 91/71 E. P. 26/77

సయ్యదు ఫక్కురుద్దీన్ సాహెబు —పిటిషనరు

దిబ్బిడేడు మహమ్మద్ సుల్తాన్ మొహిద్దీన్ సాహెబు (మైనర్) వగైరా —రెస్పాండెంట్లు

ఈ నెంబరు డిక్రీ మొత్తం వగయిరాలు రాబట్టుకొనగలందులకుగాను రెస్పాండెంట్ల తాలూకు అడుగున కలిగిన షెడ్యూలు దాఖలా సొత్తును తే 28-2-1978 దిన పగలు 11 గంటలకు కోర్టువద్ద బహిరంగముగా వేలం వేయబడును.

— షెడ్యూలు —

తూర్పు గూడూరు, బెల్లపువారి వీధిలో డోర్ నెం 5/51 అసెస్మెంటు నెం 2141 [తూ] మునిసిపల్ వీధి [ద] మునిసిపల్ లైను [ప] ఎస్.కె. హుసేన్‌సాహెబుగారిల్లు [ఉ] మస్తాన్‌సాహెబు యిల్లు. ఈ హద్దులలో యుండు షుమారు 12 అంకణములు లేక వ. మీ. 80-28 జాగాలో 6 అంకణములు లేక వ. మీ. 40-14 గల పెంకుటిల్లు- యిందుకు సంబంధించిన తలుపులు, ద్వారబంధనములు వగయిరాలు సహా.

వాదియొక్క మతింపు: రూ 1000
అమీనావారియొక్క మతింపు: రూ 5000

—సి. వి. సుబ్బారెడ్డి,
పిటిషనరు తరపున అడ్వకేటు

అనంతపురం సబార్డినేట్ జడ్జి కోర్టులో
అసలుదావా నెం. 103/77

శ్రీ [illegible] ఫైనాన్సు కార్పొరేషన్ (రిజిష్టర్డ్) ధర్మవరం, వై [illegible] పేనేజింగ్ పార్టనర్ —వాది.

శ్రీ [illegible] ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్, గాంధీనగర్, విజయవాడ మరియు తదితరులు, —ప్రతివాదులు.

[illegible] పై ప్రతివాదులకు తెలియజేయడమేమనగా, పై దావా మీ హాజరు నిమిత్తమై 27-2-78 తేదీనకి వాయిదా వేయబడినది అతేదీన మీరు కాని, మీ ఉత్తర్వుపొందిన ప్లీడరు కాని పైకోర్టువారియెదుట ఉదయం 11 గంటలకు హాజరు కావలయును. లేనియెడల పైదావా మీ పరోక్షమున తీర్మానించబడును.

—[illegible] శాస్త్రి,
—కె. ఎస్. [illegible],
వాదితరపు న్యాయవాదులు.

అభ్యర్థులు- పోటీల స్వరూప స్వభావాలు

కేవలం ఎన్నిక ప్రచారాలు, ఓట్లు, అవకాశాల విషయమే కాకుండా; అభ్యర్థులు, పోటీ స్వరూప స్వభావాలను గూర్చి కూడా కాస్త పరిశీలన జరుపుదామనిపించింది.

పన్నెండుమంది పట్టభద్రులు

ప్రస్తుతం మన పదకొండుమంది శాసనసభ్యుల్లో డిగ్రీలు కల్గినవారు నల్గురు మాత్రమే. ఈసారి గెల్చేవారిలో ఎంతమంది పట్టభద్రులుండబోతారో ఏమోగాని, పోటీ చేస్తున్నవారిలో మాత్రం పన్నెండు మంది వున్నారు. ఇందులో ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు అర్గురు, రెడ్డికాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు, జనతా నల్గురు పట్టభద్రులు. ఇందిరా అభ్యర్థుల్లో ఒకడాక్టరు,

కొన్ని విశేషాలు

ఒక ఇంజనీరు, ఒక వ్యాయామ శాస్త్ర పట్టభద్రుడు వున్నారు. ఉదయగిరిలో పోటీ చేస్తున్న మూడుపార్టీల అభ్యర్థులూ పట్టభద్రులు కావడం గమనార్హం. గూడూరు రిజర్వుడు స్థానంలోకూడా పోటీ చేస్తున్న అభ్యర్థులలో ముగ్గురు పట్టాలున్నవారు. పదహారుమంది స్వతంత్ర అభ్యర్థులలో ఇద్దరు డిగ్రీహోల్డర్లు.

పుట్టుకొత్త!

ముప్పయిముగ్గురు పార్టీ అభ్యర్థుల్లో పదిహేనుమంది శాసనసభ ఎన్నికలలో మొదటిసారిగా పాల్గొంటున్నారు. ఇందిరా కాంగ్రెస్‌లో ఏడుగురు, రెడ్డికాంగ్రెస్‌లో అర్గురు, జనతాలో ఇద్దరు కొత్తవారు. అంటే జనతాపార్టీ అభ్యర్థులలో అధిక సంఖ్యాకులు పాతవాళ్ళన్నమాట. అంతే కాదు; జనతాలో బి. సి. కొండయ్య, వెంకయ్యనాయుడుగార్లను మినహాయిస్తే, తక్కిన అందరూ మాజీ కాంగ్రెస్‌వాదులే. అందులో నల్గురు కాంగ్రెస్ శాసన సభ్యులుగా వుండినవారు.

అభ్యర్థులందరూ ఏదో వొక రాజకీయాల్లో వున్నవారే; కాని ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులు జి. సుందర రామయ్య (అల్లూరు), డాక్టరు బి. సుందరరామరెడ్డి (ఆత్మకూరు), పత్రా ప్రకాశరావు (గూడూరు) గారలు ఎన్నికలకేకాదు; రాజకీయాలకే పుట్టుకొత్త! ఈ విషయంలో రెండవవరుసలో మాదాల గోపాలయ్య (నెల్లూరు), ఒంటేరు రమణారెడ్డి (కావలి), రాజయ్య (గూడూరు), వీరాస్వామి (సూళ్లూరుపేట), డేగా నారసింహారెడ్డి (రాపూరు) వస్తారేమో!

కేవలం ఇందిరాగాలి!

అభ్యర్థులలో ప్రతి ఒక్కరికి స్వంత బలమో, వర్గబలమో, బంధుబలమో, మరేదో ఒకబలం వుండితీరుతుంది. కాని అల్లూరు, సర్వేపల్లి ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థులు సుందరరామయ్య, సి. వి. శేషారెడ్డి కేవలం ఇందిరాగాలిని నమ్ముకొని దిగినవారే! అందులో శేషారెడ్డి కొంతనయం; పేరు, వూరు తెలుసు; ఒకటి రెండు ఫిర్కాలో కాస్త పరిచయమూ కూడావున్నాయి.

అందరు సంగతి మాకు పూర్తిగా తెలియదుకాని, ఈ ఇద్దరుమాత్రం ప్రధానంగా హరిజన, గిరిజన, బలహీనవర్గ ప్రజలను మాత్రమే కలుసుకొంటున్నారు; వారిమీదనే ఆధారపడివున్నారు. పెక్కు గ్రామాలలో పోలింగు ఏజంట్లుకూడా ఆ వర్గాలవారే వుండబోతారు. నమ్మదగినగాలి, ఆధారపడదగిన మనుషులు!

బలవంతులు

పార్టీల బలమేకాకుండా, వ్యక్తిగతమైన పలుకుబడితో ఎన్నికలలో ఢీ కొంటున్న అభ్యర్థులు కొందరున్నారు. ఆనం వెంకటరెడ్డి (నెల్లూరు), ఆనం భక్తవత్సలరెడ్డి (సర్వేపల్లి), వెంకటగిరి రాజా వీరిలో ముఖ్యులు. మేకపాటి బాలకృష్ణారెడ్డి (అల్లూరు), గునుపాటి రామచంద్రారెడ్డి (సర్వేపల్లి) గార్లుకూడా ఈ లెక్కలోనే పడతారు.

జనతా అభ్యర్థులకైనా పార్టీబలం కొంత చేకూరుతుంది; బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులు తమ బలమును తాము లాక్కోవలసిందేగదా!

అయినా నెల్లూరు, సర్వేపల్లిలలో ఆనం వారికి వచ్చే ఓట్లలో అత్యధికభాగం వారి స్వంతబలంవల్ల వచ్చేవిగానే వుంటాయి.

వ్యక్తిగత పోటీలు

పార్టీపేరువున్నా "పోటీమాత్రం వ్యక్తిగతంగా జరిగే నియోజకవర్గాలు"– కావలి, గూడూరు.

కావలిలో కొండపనాయుణ్ణి ఓడించాలని యానాదిరెడ్డి, యానాదిరెడ్డిని పరాజితుణ్ణి చేయాలని కొండపనాయుడులక్ష్యం; వారికి పార్టీ నామకార్థమే! అట్లనే గూడూరులో కూడా. కోట – వాకాడులు రెండూ ఇందిరాకాంగ్రెస్ కాబట్టి, ఈ ఎన్నికలలో వారిమధ్య ఘర్షణ వుండబోదనుకున్నాం; కాని నల్లపరెడ్డిగారు ఇక్కడ స్వతంత్రావతారం ఎత్తడంతో, ఇదీ వ్యక్తిగతమైన పోటీగానే పరిణమించింది.

ముసలం

యాదవకులంలో ముసలం అన్నట్లు, ఉదయగిరి తాలూకాలోని మాజీ స్వతంత్ర పార్టీ, మాజీ జనతాపార్టీలో ముసలం పుట్టింది. అంటే కమ్మవారు చీలిపోయి, ఢీ కొంటున్నారన్నమాట. ధనేంకుల నరసింహం జనతా అభ్యర్థిని బలపరుస్తుండగా, తక్కిన కమ్మవర్గీయులు సమైక్యంగా ఇందిరా కాంగ్రెస్‌కు పనిచేస్తున్నారు.

ఇద్దరు కమ్యూనిస్టులతో...

జిల్లాలో ఇద్దరు కమ్యూనిస్టులను ఢీ కొంటున్న ఏకైక అభ్యర్థి పెళ్ళకూరు రామచంద్రారెడ్డి. ఆయన సి.పి.ఎం., సి.పి.ఐ రెంటినీ ఎదుర్కొనవలసి వస్తున్నది. రెండు కమ్యూనిస్టుపార్టీలు తలపడుతున్న నియోజకవర్గంకూడా ఇదే!

ఎందులోకి రానివి

ఏ వర్గీకరణలోకిరాని నియోజకవర్గాలు రాపూరు, సూళ్ళూరుపేట. అభ్యర్థులందరి మధ్య సాదాపోటీతప్ప, ప్రత్యేకతలేమీ లేవు.

మాకు తోచినంతవరకు మన అభ్యర్థులు, పోటీల స్వరూప స్వభావాలివి!

★

నెల్లూరు నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి



మహాశయులారా!

నేను ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా నెల్లూరు నియోజకవర్గమునుండి పోటీచేయుట మీకెల్లరకును తెలిసినవిషయమే. ఈ సందర్భములో వార్డులలోని ప్రతిఓటరును కలుసుకొడానికి, మీ ఆశీస్సులు పొందడానికి ప్రయత్నిస్తున్నాను. కాని ఎన్నికలతేది సమీపించడంవలన వ్యవధి చాలాతక్కువగనున్నది. కావున అభిమానులు, మిత్రులు కార్యకర్తలు, యితరపెద్దలు నా విజయానికి తోడ్పడుతూ మీపవిత్రమైన ఓటును నాకు యిచ్చి నన్ను గెలిపించకోరుతున్నాను.

నేను చిత్తశుద్ధితో పట్టణ, జిల్లా అభివృద్ధికి, బలహీనవర్గాలకు రైతాంగానికి నా శాయశక్తులా కృషి చేయగలనని ప్రమాణం చేయుచున్నాను.

మీ అభిమానం చూరగోరే

కె. వి. సుబ్బారెడ్డి బి. ఎ.





ఉదయగిరి
ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థి
మాదాల జానకిరాం
విజ్ఞప్తి



పేదలపాలిట పెన్నిధియై, కొన్ని శతాబ్దములుగా అణగద్రొక్కబడిన హరిజన, గిరిజన, వెనుకబడినవర్గాల ప్రజలకు అండగానిలిచి, మూగవోయిన పేదలలో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మస్థైర్యాన్ని, వ్యక్తిత్వాన్ని ప్రసాదించి, వారికి నోరిచ్చి వారిపాలిట ఆశాజ్యోతియై వెలసిన శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యర్థిగా నన్ను ఉదయగిరి శాసనసభా నియోజకవర్గానికి నిర్ణయించినారు.

నేను ఆమె నాయకత్వాన్ని బలపరుస్తూ, తాలూకాభివృద్ధికి పాటుబడగలననే దృఢవిశ్వాసంతో మీ సహాయ సహకారములు అర్థించుటకు మీ ముందుకు వస్తున్నాను.

దయచేసి ఆదరించండి!

—మాదాల జానకిరాం

★ ★ ★

హత్యలు మానభంగాలు స్వాహాలు!

వెంకటగిరి కిరాతకం.

ఒకేసారి మూడు హత్యలు!

గూడూరుకు 12 కి. మీ. దూరాన, వెంకటగిరి రోడ్డు సమీపంలోవున్న తిరువెంగళాయపల్లి అనేఊళ్ళో 13 తేదిరాత్రి ఒకేసారి ముగ్గురి హత్య చెయ్యబడ్డారు. మూలి రమణారెడ్డి అనే 60 ఏళ్ళ వృద్ధుణ్ణి, అతని భార్య శేషమ్మ (45) ను, వాళ్ళ కుమార్తె పావులూరు పద్మమ్మ (25) ను పరమ కిరాతకంగా హత్యచేశారు.

జిల్లావార్తలు

అంతకంటే దారుణమేమిటంటే, ఆ హత్యలు చేసినదెవరోకాదు, ఆ ఇంటి అల్లుడేనట! హతురాలైన పద్మమ్మ భర్త పావులూరు వెంకటసుబ్బారెడ్డి (30) ఈ హత్యలు చేశాడని అనుకొంటున్నారు. నాగేళ్ళక్రితం అతను భార్యను తన్నే వాడట. ఆమె పుట్టింటికిచేరి, భరణానికి దావావేసిందట. ఆ దావా ఆమెతరఫున ఆమె తండ్రి మూలి రమణారెడ్డి వేయించాడట. ఆ వ్యవహారం కోర్టులో జరుగుతున్న దట్ట. విచారణ గిడారణ అంతాపూర్తయి, రేపో మాపో జడ్జిమెంటు ఇవ్వేదశలో ఉందట. తీర్పు తనకు వ్యతిరేకంగావస్తుందని అనుమానించినట్టున్నాడు ఆ అల్లుడు. అర్థరాత్రి సమయంలో అదను చూసి గ్రిస్తు దిన ఉత్తరూమంను భార్యను ముగ్గుర్నీ ఒక్కవేటుకొ .. త చేశాడని చెప్పుకొంటున్నారు.

గ్రామస్థులు ఈ హత్యలనుగూర్చి గూడూరు రూరల్ పోలీసు స్టేషనుకు వెంటనేతెలియజేసినా, 14తేది మధ్యాహ్నం దాకా పోలీసువారు శోక్యం కల్గించుకొనక పోవడం అన్యాయంగా ఉందని, గ్రామస్థులు అసహ్యించుకొంటున్నారని ఒకరు మాకు వ్రాస్తున్నారు. దొరి గిరీలు అయితే సరేననుకోండి; ఇటువంటినూరఖకాండలో కూడా పోలీసు అలక్ష్యంగా ఉండడం ఏమిటి? ఇది మహోదారుణమైన సంఘటన. నరరూపరాక్షసుడుకన్న, మనిషి జన్మ ఎత్తినవాడెవడూ చెయ్యలేడీపోరం. ఈ దర్యాప్తులో పోలీసుచురుగ్గా ఉంటుందని ఆశిస్తాము.

కనుపర్తిపాడు మానభంగం?

కనుపర్తిపాడులో 16తేది రాత్రి ఒక యువతిని ఇద్దరు వ్యక్తులు మానభంగం చేశారని ఆ గ్రామానికిచెందిన ఒక కాలేజి విద్యార్థి వ్రాస్తున్నారు.

ఆ యువతిని నెల్లూరు వెంకటేశ్వర పురమట. ఆమె తల్లిదండ్రులు వరికోతల కూలీగ్గా కనుపర్తిపాడులో ఉండినారట. ఆరాత్రి ఆమె వెంకటేశ్వర పురంనుండి కాలినడకన కనుపర్తిపాడు వెళ్తుండిందట. ఊరిగెవిట్లో రైసుమిల్లువద్ద ఆమెను ఇద్దరు యువకులు అటకాయించి, ఎత్తుకొనిపోయి చెరిచారట. ఆమెగొంతుచిరిగేట్టు అరిచి దని, ఐనా రైసుమిల్లుదగ్గ వుండినవారు భయపడి అక్కడికి పోలేదని; ఇంతలో 17 నెంబరు టౌనుబస్సు పోతుంటే ఆపారని; అందరూ

—కారవ 11 పేజీలో

శ్రవ్యకావ్యంలో నాటకీయతకు మార్గంచూపినవాడు నన్నయ

- నన్నయ నాటకీయత
- భారతంలో పాత్రల పేర్లు
- తెలంగాణాలో సాహిత్యవికాసం

—ఇవీ ఈసారి కవిత్రయ జయంతుల ప్రధాన విషయాలు

సాధారణంగా నాటకీయతకు తిక్కనను పేర్కొంటాం. కానీ నన్నయను పేర్కొన్నారు శ్రీ ఎస్. వి. భుజంగరాయశర్మ.

సామాన్యంగా భారతంలో పాత్రపోషణనుగూర్చి విశిష్టంగా చెప్పుకొంటాం. కానీ భారతంలో పాత్రల పేర్లనుగూర్చి పరిశోధనాత్మకంగా ప్రసంగించారు ప్రొఫెసరు జి. ఎన్. రెడ్డి.

ఎర్రన ప్రబంధపరమేశ్వరత్వాన్ని చర్విత చర్వణం చేస్తుంటారు. కానీ ఎర్రనను అవతలించి మరి, ఈ శతాబ్దారంభం నుండి తెలంగాణాలో జరిగిన సాంస్కృతిక సారస్వత వికాసాన్ని వికసనాన్ని వివరించారు శ్రీ దేవులపల్లి రామానుజరావు. ఈ మూడూ—కొంచెం నిశితంగా పరిశీలిస్తే—వేదికపై ప్రత్యేకంగా వ్యక్తీకరించడానికి తగినంత అవకాశాలు పరిధులు ఉన్న వస్తువులుగా కన్పట్టాయి.

'ఈ ఎలక్షన్ హడావుడిలో కవిత్రయ జయంతులేమిటండీ?' అని మేము గత వారం ఒకమాటన్నాము; కానీ ఎలక్షన్లు కాదుగదా, జగత్ప్రళయమే వచ్చినా, ఈ సభలకు హాజరయ్యే సాహిత్యాభిమానులు—వారి సంఖ్య స్వల్పమే కావచ్చు—రాక మానరని నిరూపించాయి ఈ సారి కవిత్రయ జయంతులు. వర్ధమానసమాజాధ్యక్ష్యాన 11, 12, 13 తేదుల్లో టౌనుహాల్లో 'నిరాఘాటం'గా జరిగిన ఈ సభలకు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 'కవిత్రయ జయంతి సంఘా' ధ్యక్షుడుగా మాత్రమే వేదికమీద కూర్చున్నారు.

తొలిరోజు నన్నయ జయంతిలో కావలి 'జవహర్ భారతి'యుడు శ్రీ ఎస్. వి. భుజంగరాయశర్మ అధిపత్యంలోంచి ఒక పట్టాన్ని ఉపహరించి, నన్నయ నాటకీయతను దర్శింపజేశారు.



నెల్లూరులో కవిత్రయ జయంతులు

శ్రవ్యకావ్యంలో నాటకశిల్పప్రాధాన్యం గూర్చి భుజంగరాయశర్మగారు చక్కగా విపులీకరించారు. సాహిత్యానికి నాటకం పతాకం—అనడానికి ఆయన కొన్ని ఉదాహరణలిచ్చారు.


"ఆంగ్ల వాఙ్మయంలో గొప్పకవి ఎవరని ప్రశ్నిస్తే, ఎక్కువమంది ఆంగ్లేయులు షేక్స్పియర్ను పేర్కొంటారనుకొంటాను. అలాగే సంస్కృత సాహిత్యాధ్యయనులు—అభిరుచిబట్టి కొందరు భాసుణ్ణి, మరి కొందరు వాల్మీకిని పేర్కొన్నా—ఎక్కువ మందికి కాళిదాసు ఇష్టం కావచ్చు. అదే విధంగా తెలుగు సారస్వత ప్రపంచానికి చక్రవర్తి ఎవరు—అని ప్రశ్నిస్తే తెలుగువారు తిక్కనఅని ఏకగ్రీవంగా చెప్పుకొంటారు. షేక్స్పియర్కు అంతటి కీర్తి తెచ్చింది నాటకాలు. కాళిదాసుకుకూడా దృశ్యకావ్యాలే అంతటి స్థానాన్నిచ్చాయి. తిక్కన నాటకం రాయలేదు. కానీ భారతాన్ని నాటకీయంగా రాయడంవల్ల ఆ గౌరవం దక్కింది.

"కాబట్టి మిగతా అన్ని సాహిత్య ప్రక్రియలకంటే, నాటకం విలక్షణమైనది. శ్రవ్యకావ్యకవి తాను దర్శించినదాన్ని సన్నివేశ కల్పనతో, వర్ణనలతో పాఠకుల ముందు పెడతాడు; తాను పొందిన సాక్షాత్కారాన్ని పాఠకుడికి అందజేస్తాడు. కానీ దృశ్య కావ్యకవి అట్లా మాట్లాడలేడు. అతనికి గొప్ప సాక్షాత్కారం ఉంటుంది;

—కారవ 11వ పేజీలో

ఆత్మకూరు నియోజకవర్గం
ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి
డా. బి. సుందరరామిరెడ్డి



ఆత్మకూరు నియోజకవర్గం ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా నియమింపబడిన మన డాక్టరు సుందరరామిరెడ్డి స్వగ్రామం బట్టెపాడు. చిన్నప్పటినుండి పేదలంటె అర్థంచేసికొన్న మనిషి. సేవాభావం కలిగినవ్యక్తి. మనకు చాలా అందుబాటులో మనిషి. పేదల అభ్యుదయానికి సేవచేయాలనే సంకల్పం కలిగినవాడు. నిష్కళంకుడు, నిస్వార్థపరుడు. అట్టి సుందరరామిరెడ్డిని గెలిపించుకొనడం మన విధి. మీ పవిత్రమైన ఓటు హస్తంగుర్తుపై వేయండి.

— ఇట్లు —

ఒక ఓటరు, వాకిలి.

పోలింగ్ తేది: 25-2-78

సర్వేపల్లి శాసనసభ నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి



ఈనెల 25వ తేది జరుగు ఎన్నికలలో మన అసెంబ్లీ నియోజకవర్గమునకు జాతీయ కాంగ్రెసు తరఫున నన్ను నిర్ణయించిరి. మీ కందరకు నేను చిరపరిచితుడనే. మిమ్మల్ని కలువవలెననే ప్రయత్నంలో మన నియోజకవర్గంలో తిరుగుచున్నాను. విధిగా కలుసుకొనగలను. నా శాయశక్తులా పార్టీ నిర్మాణానికి కృషిచేయుచుంటిని. ఈ ఎన్నికలలో మీరు నాకు సంపూర్ణసహాయములందించి మీకు, మనపార్టీకి సేవచేసే అవకాశం కల్పించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.



భవదీయుడు

గునుపాటి రామచంద్రారెడ్డి.

Space donated by Damavarapu Sreenivasulu Reddy, Sarpanch, Pottempadu.

జిల్లాలో ఏ పార్టీకి ఎన్ని స్థానాలొస్తాయి?

జిల్లాలో ఏ పార్టీకి ఎన్ని స్థానాలొస్తాయి అనే ప్రశ్నకు జవాబు చెప్పడం కష్టమనేది అటుంచి, మేము చెప్పడం బాగుండదు. మాకు అందిన సమాచారాన్ని బట్టి, మా అనుభవాన్నిబట్టి, మా వూహాపాటవాన్నిబట్టి, మేము ఎంత నిష్పాక్షికంగా అంచనావేసినా, అది పాక్షికంగానే

జిల్లా ఎలక్షన్ రాజకీయాలు

కనపడుతుంది. పెద్ద పెద్ద పార్టీలు, బడా బడా అభ్యర్థులు ఎవ్వరూరారు; అందరూ, నిన్నకాక మొన్న చీలివచ్చిన చిన్నపార్టీ, గోచి మొలతాడులేని అడుగుశేణి అభ్యర్థులు వస్తారని మేముచెప్తే, పాక్షికంగా కనపడక ఎట్లా వుంటుంది? వాస్తవాన్ని గుర్తించడానికి, గుర్తించినా వొప్పుకోడానికి అందరి మనసులు అంగీకరించవుగదా! అందువల్లే ఆ వివాదంలోకి పోకుండా వివిధ నియోజకవర్గాల ఈనాటి పరిస్థితిని సమీక్షిస్తాం—

* * *

సమీక్షకు ముందు చెప్పవలసినమాటలు కొన్ని వున్నాయి. కొన్ని నియోజకవర్గాలలో డబ్బు ధారాళంగా ప్రవహించేట్టుంది. 1967 లోనే ఎర్రపెట్టెలో కవ్వడబ్బు తీసుకొని, పచ్చపెట్టెలో ఓట్లు వేశారు. ఇప్పుడూ అంతకంటే భిన్నంగా జరగదు. అందువల్ల ఆ విషయాన్ని అంతగా పట్టించుకోవలసిన అవసరంలేదు.

ఓటర్లను పోకుండా నిర్బంధిస్తారా అనే అనుమానంవుంది. అది అన్ని గ్రామాలలో జరగదు; కొన్నిచోట్ల జరగవచ్చు. అట్లా జరక్కుండా చూడండి అని అడుగుతున్నారట పేద ఓటర్లు. అట్లనే దొంగఓట్లు దగా హోల్‌సేల్‌గా వుండవచ్చునంటారు. అది కార్డు సకాలంలో చర్య తీసుకోగలిగితే, ఇవేవీ సాగవు. కలెక్టరుగారు ప్రత్యేకశ్రద్ధ వహించగలరని ఆశిస్తాము.

* * *

కావలి సంగతి గతవారమే చెప్పాము; పోటీతీవ్రంగా, తీవ్రాతితీవ్రంగావుందని. ఆ పరిస్థితి అట్లనేవుంది. ఈవారం కొత్త పరిణామం 'కిడ్‌నేపింగ్'లట! ఈయన దూరలేని గ్రామాలు కొన్ని అయినవి, అయన అడుగుపెట్టడానికి అవకాశంలేని గ్రామాలు కొన్ని ఈయనకు వున్నాయంటారు. నిజమేకాని లేబర్ యానాదిరెడ్డి 'చేతిని' గట్టిగా పట్టుకొని వున్నారనే వాస్తవంకూడా ఒకటుంది. పోటీ నువ్వానేనా అన్నట్టుగా వున్నదని చెప్పేవారి తుది తీర్పుకూడా గెలుపు యానాదిరెడ్డిదేనని.

కావలిలో జనసంఘీయులు 'అంతరాత్మను చంపుకొని' యానాదిరెడ్డికి చేస్తున్నారనే గతవారపు మా వార్త కు ఆ మిత్రులు కోపోద్రిక్తులైనట్టుంది. ఆ వార్త అబద్ధమని, తాము యానాదిరెడ్డికి చేయడంలేదని శ్రీ పి. ఎల్లమ్మారెడ్డి ప్రకటిస్తున్నారు.

* * *

ఉదయగిరి సీటు విషయంలో జనతా వాళ్ళే హోప్‌ఫుల్‌గాలేరు. జానకిరాందే జయమంటారు. ఏ ఆధారంతో మీరీమాట అంటున్నారంటే; లెక్కవక్కలు, మనుషులు మార్గాలు ఆ వివరాలన్నీ చెప్పారు; ఆధారంలేని అంచనాకాదు.

* * *

> ### ఆశలు - ఆకాంక్షలు
>
> జిల్లాలో తమకీ క్రింది స్థానాలు రాగలవని వివిధ రాజకీయ పార్టీలు ఆశిస్తున్నాయి.
>
> **ఇందిరాకాంగ్రెస్**
>
> హోల్ మొత్తంగా పదకొండు సీట్లు!
>
> **జనతాపార్టీ**
>
> ఆత్మకూరు, నెల్లూరు, సర్వేపల్లి, వెంకటగిరి
>
> **రెడ్డి కాంగ్రెస్**
>
> సర్వేపల్లి, అల్లూరు, వెంకటగిరి

ఆత్మకూరుమీద ఇటు జనతాకు, అటు ఇందిరా కాంగ్రెస్‌కు ఆశావుంది, నమ్మకమూవుంది.

కొండయ్య ప్రచారము ఆర్భాటంగా వుంటుంది; ఆయనఓటర్లు బహిరంగంగానే వుంటారు. డాక్టరు సుందరరామరెడ్డి రాజకీయ మెళుకువలు తెలియనివాడు కాబట్టి ప్రచారం సాదాగావుంటుంది; ఆయనను అభిమానించే ఓటర్లు బయటకు చెప్పుకునే వారుకాదు. గెలుపు ఓటముల చర్చకు ముందు, ఇరువురి అభ్యర్థిత్వాలలోని ఇటువంటి తేడాలను గమనించాలి. మీకు ఆసక్తి వుంటే ఈ అంచనా చదవండి: "చిరువూరు, కలువాయి ఫిర్కాల్లో డాక్టరుకు కొద్దిఅయినా మెజారిటీరాయం. అనంతసాగరంలో హాఫ్ అండ్ హాఫ్; ఎ. ఎస్. పేట డాక్టరుకు మెజారిటీ; మహిమలూర్లో ముగ్గురూ సమతూకం, కొండయ్య ఎంత సాగదీసినా చివరనలో ఆయనకు మెజారిటీరాదు; ఆత్మకూరు పరిసరాల్లో డాక్టర్దే ఆధిక్యత". —ఇదీ ఆ అంచనా, మాకు అంతలోతుగా తెలియదు.

ఆనం సంజీవరెడ్డి అవసన్నంగా వ్యవహరించకుంటే, డాక్టరు విజయానికే అవకాశాలెక్కువని పరిశీలకుల అభిప్రాయం. సంజీవరెడ్డి కాస్త 'బ్యాలెన్స్' కోల్పోయి శ్రీహరినాయుడికి కాకుంటే, జనతాకు వెయ్యమంటున్నాడని; మా ముందూరు, మాగుపల్లెలలో ఆ విధంగా చెప్పాడని వార్త. తప్పులు చెయ్యను మొదలుపెడితే, అవి ఒకటి రెంటితో ఆగవు. సంజీవరెడ్డి కొంచం సమాళించుకొంటే బాగుంటుంది.

* * *

అల్లూరులో కాలయ్య ఉధృతం తగ్గిందని, ఆయన్ను నిరుత్సాహం ఆవరించిం

—కొనవ 9వ పేజీలో

నెల్లూరు నియోజకవర్గానికి "జనతాపార్టీ" అభ్యర్థి

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు



మనకు కొత్తగాదు

చిన్నతనమునుండి, ఈనాటివరకు సామాన్య - పేదప్రజలమధ్య మెలగుతూ, అందరికి నోట్లో నాలుకవలెవుంటూ, పేదలసమస్యలను అవగాహనజేసుకొని, వాటిని పరిష్కరించుటకునిరంతరము కృషిచేసినవ్యక్తి. వారి రాజకీయ జీవితము అందరికి తెలిసినదే. పదవిలోవున్నా, లేకపోయినా, సామాన్య ప్రజను తన హృదయాంతరాళములో వుంచుకొనేవ్యక్తి. కనుక

మన పవిత్రమైన ఓటును



వారికిచ్చి, వారిని గెలిపించి, మనకు సరియైన ప్రతినిధిని ఎన్నుకొన్నామన్న ఖ్యాతిని మన నియోజకవర్గము నిలుపుకొనవలసినదిగా ఓటరు మహాశయులకు విజ్ఞప్తిచేయుచున్నాము.

భవదీయులు

నెల్లూరు నియోజకవర్గ ఓటర్లు.

నెల్లూరు నలుచెల్లెళ్లు

విలార్మకుడు

చరణ్ సింగు

హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ 22 తేది విశాఖ నుండి హెలికాప్టర్‌లో నెల్లూరులో దిగబోతున్నారు. ఆరోజు సాయంత్రం 6-15 గంటలకు సభ.

21 తేదీ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ వస్తారట.

ప్రధాని మొరార్జీ జనతా ప్రెసిడెంటు శ్రీ చంద్రశేఖర్ కూడా రప్పించే ప్రయత్నం వున్నట్లుంది.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ 21 నెల్లూరు వస్తారట. తమ ఎ. డి. ఎం. కె. అభ్యర్థి ప్రచారానికి.

కేంద్ర మంత్రులు శ్రీ సికిందర్ భక్త్, శ్రీ పి. రామచంద్రరెడ్డిగార్ల ప్రోగ్రాం ఈరోజు (17 తేదీ) వుంది.

ఇందిరాగాంధీ ఎంతమంది జగజ్జెట్లైన మగవాళ్ళకు పనిపెట్టిందో చూడండి!

ఓట్ల లెక్కింపు

ఈ జిల్లా నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు అయాచోట్ల 27 తేది ఉదయం 8 గంటలకు ప్రారంభమై, ఫలితం ప్రకటించేవరకు కొనసాగుతుందని కలెక్టరు శ్రీ టి. ము వెంకటప్ప ప్రకటిస్తున్నారు.

కావలి, ఉదయగిరి నియోజకవర్గాలు కావలి ఆర్. డి. ఓ. ఆఫీసు.

అల్లూరు, కోవూరు నియోజకవర్గాలు నెల్లూరు పాలిటెక్నిక్.

రాపూరు, ఆత్మకూరు, నెల్లూరు, సర్వేపల్లి డి. కె. డబ్ల్యు. కాలేజి (నెల్లూరు)

సూళ్ళూరుపేట, వెంకటగిరి గూడూరు నియోజకవర్గాల గూడూరు సబ్ కలెక్టరు ఆఫీసు, తాలూకాఫీసు, పంచాయతీ సమితి ఆఫీసుల్లో జరుగుతాయి.

ఎన్నికల ప్రచారాలు- జాతీయ నాయకులు

ఎలక్షన్ల పుణ్యమా అని జాతీయ నాయకులనుచూచే భాగ్యం, వినే అదృష్టం నెల్లూరీయులకు కలుగుతోంది. 1955 ఎన్నికల తర్వాత ఇంత మోహరింపు, ఈ రామందాడి ఎన్నడూ ఎరుగము. కేంద్ర మంత్రులు-అందులోనూ సాక్షాత్తూ హోం మంత్రి, రక్షణ మంత్రి వగైరా ముఖ్యులే తరలివస్తున్నారంటే, మూలబడి రాష్ట్రాలే జయల్దే గారన్నమాట

13 తేది ఉదయం రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం 'సికింజెవ్వరు' అన్నట్టు హెలికాప్టరులో వచ్చారు. కో. సెం. బ్యాంకు ఆవరణలో సభ. జగ్జీవన్‌రాం ఉపన్యాసాలు ధర్మోక్తులకు విసుర్లకు పేరు. కాని ఇక్కడి ఉపన్యాసం ఎందువల్లనో చప్పగా ఉండింది. రెండు కాంగ్రెసులూ తగలబడిపోతున్నాయి, మా జనతా గృహంలోకి రండి, సుఖి చండి-అని పిల్చిపోయారు. తలుపొకరు, ద్వారబంధం ఒకరు, కూసం ఒకరు, వాసం ఒకరు ఊడబెరుక్కొని పోతున్న జనతా గృహంలోకి పెద్దాయన పిలుస్తున్నారు, పోదాంపదండి సుకిద్దాం!

12 తేది ఆటిఫ్లేగ్ అలి, కేంద్రంలో చిన్నమంత్రి అలి ఆయన్ను పిలిపించారు; కోటమిట్టలో సభ పెట్టారు. మేము వెళ్ళేసరికి, చిన్నవాళ్ళు ఆయనెవరో గొప్ప యాక్టరుగా ఉన్నాడండీ; ఏడ్చారు, ఏడ్పించారు, బాపురమన్నారు, అబ్బో దిబ్బో మన్నారు, రకరకాల అభినయాలు చేశారు -అని చెప్పారు. అయ్యా, ఇవి ఎన్నికలు. యాక్టర్లూ వస్తారు, వగలవేషగాళ్ళూ వస్తారు. వినోదించడం మనవంతు!

14 తేది సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ వచ్చారు; కో. సెం. బ్యాంకులోని రెడీమేడ్ వేదిక మీద సభ. కోవూరు కమ్యూనిస్టులు ఎక్కువగా వచ్చినట్టున్నారు. జనతా ఆర్థిక విధానంతో తాము విభేదిస్తున్నా, వారికి మద్దతు ఇస్తామని; అతే మంత్రివర్గాల్లో మాత్రం చేరబోమని నంబూద్రిపాద్ అన్నాడు.

ఆచార్యరంగా 12 తేది వచ్చారు. దగదర్తి, పొదలకూరు, ఉదయగిరి పర్యటించారు. ఎనభైయేళ్ళ ఆ వృద్ధునిలో ఆ స్పిరిట్ ఎక్కడిదో, ఇందిరమ్మను అందరూ ఏకమై అన్యాయం చేసేస్తున్నారు, ప్రజలు రక్షించుకోవాలి అంటూ ఆయన ఉద్రేకంగా ఉపన్యసించారు.

పిల్లకాయల దొంగలు

పిల్లకాయల్ని ఎత్తుకపోతున్నారనే గలభా రోజురోజుకు ఎక్కువైపోతూంది. చక్రాల నరసింహామూర్తి అనే సంస్కృత కళాశాల విద్యార్థిని 10 తేది ప్రొద్దున ఎవరో ఎత్తుకపోయారట; వ్యాన్లో తీసుకపోతుండగా బిట్రగుంటవద్ద స్పృహవచ్చిందట; వ్యాన్ ఆగగా ఆ అబ్బాయి, మరొక పిల్లవాడు దూకి పారిపోయి వచ్చారని అన్నారు. ఆ వ్యాన్లో ఇంకా కొందరు పిల్లకాయలు స్పృహ లేకుండా పడివుండినారని ఆ పిల్లవాడు చెప్పాడు. ఆ వ్యాన్ కోసం పోలీసు గాలించింది.

అతే పోలీసు ఈ కథలను పూర్తిగా నమ్మడంలేదు. ఇవన్నీ నిరాధరమైన పుకార్లేనంటూంది. అరవై దెబ్బయిమంది మాత్రం కన్నడి "కి తీసుకొం"; వాళ్ళను ఎంతవరకూయిందివా ఆ చూకీ అన్వేషం లేదంటూంది. పిల్లకాయలు నెల్లూరులో వదంతులు ఇనుళ్ళవుట్ట పిగిలినట్లు వస్తున్నాయి. ఫలానా డాక్టరమ్మను పట్టుకపోయారని; ఇదుగో ఇక్కడ ఎత్తుకపోయారంటే అదుగో అక్కడ ఎత్తుకపోయారని అంటున్నారు. ఇదుగో పులి అంటే అదుగో తోక అన్నట్లున్నాయి ఈ పుకార్లు. పిల్లల అసలు పిల్లకాయల దొంగతవాలే లేవనేస్తున్నారు పోలీసువాళ్ళు. పైగా రిపోర్టులేవీ- లని అడుగుతున్నారు. పిల్లవాడు పోవడం, తిరిగి రావడం జరిగిన తర్వాతనే ఈ కథలు బయటికొస్తున్నాయి; ఇదుగో మా పిల్లవాడు పోయాడని ఎవరూ రిపోర్టు ఇవ్వడంలేదే అంటున్నారు.

నెల్లూరులోనేకాదు, కావలి, గూడూరుల్లో కూడా అలజడిగా వుంది. పిల్లకాయలు కొత్తగా కొట్టి పారెయ్యనూలేము; నమ్మనూలేము. అట్లా వుంది పరిస్థితి. పిల్లకాయలు కనబడకుండా పోయినవాళ్ళు రిపోర్టుచేస్తే, గట్టిగా నమ్మవచ్చు ఫలానా పిల్లవాడు కనబడ్డంలేదని తెలిస్తే నమ్మవచ్చు. అటువంటి ఫిర్యాదులే లేవు ఇంతదాకా!

ఏమైనా, పోలీసు దీన్నంతట్నీ ఒక్క మాటతో కొట్టివెయ్యడం సమంజసంగా లేదు. ఆచూకీ తీయడానికి ఇంకా శ్రద్ధ వహించాలి. అనేకూడా వదంతులునమ్మి, విస్తరింపజేసి అనవసరంగా భీతావహం కల్గించడం మంచిదికాదు.

జాతీయ బహుమతి పొందిన విద్యార్థి



వి. ఆర్. కాలేజి బి. ఎస్‌సి. విద్యార్థి టి. వెంకటేశ్వర్లు ఎన్. సి. సి. నావికా దళంలో షిప్ మాడలింగ్‌లో జాతీయ స్థాయిన ప్రథమ బహుమతి పొందాడు.

వివిధ రాష్ట్రాలలో ఎన్.సి.సి. క్యాడెట్లకు షిప్ మాడలింగ్‌లో పోటీలుపెట్టి, ఒక నమూనాను ఉత్తమమైందిగా ఎన్నుకొంటారు. అట్లా ఎన్నికైన నమూనాలన్నిటికీ ఢిల్లీలో జాతీయ పోటీలు నిర్వహించి, అందులో మొదటిదిగా వచ్చిన దానికి రిపబ్లిక్ దినోత్సవాన బంగారుపతకం ఇస్తారు. మన వెంకటేశ్వర్లు పొందింది ఆ జాతీయ బహుమతి. ఆ బహుమతి మన రాష్ట్రానికి రావడం ఇదే ప్రథమం.

వెంకటేశ్వర్లను హైదరాబాదులో ఘనంగా సన్మానించారు; బ్రహ్మాండంగా ఊరేగించారు. కానీ మన వి.ఆర్. కాలేజిలో మాత్రం చలనమేలేదు!

జనతా ప్రమాదం- మరొక మరణం

వేదాయపాళెం స్టేషను వద్ద 9 తేది జరిగిన మద్రాసు-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్సు ప్రమాదంలో గాయపడినవారిలో మరొకరు హాస్పిటల్లో మరణించారు. అంటే మొత్తం హతుల సంఖ్య 10 అయిందన్నమాట.

ఈ ప్రమాదానికి సంబంధించి రైల్వేవారి విచారణ 13, 14 తేదుల్లో జరిగింది. చాలా మంది సాక్ష్యమిచ్చారు. తీర్పు ఏమిటో ఇంకా తెలియరాలేదు. ★

(9వ పేజీకొరకు)

రెండు బలీయమైన వర్గాలుగా చీలిపోయి వున్నారని, ఇక్కడ చేరు ఓట్లుకూడా 14 శాతమేనని, అందువల్ల శ్రీనివాసులురెడ్డికి అవకాశం లేదని వారివాదన. ఎన్నికల గాలి అన్నిచోట్లా ఇందిరా కాంగ్రెస్‌కు అనుకూలమైతే, ఇక్కడా అనుకూలంగా వుండాలని మా అభిప్రాయం.

. . .

సూళ్ళూరుపేట పిట్టకూతే వినబడుతున్నది. మార్పున్నదని ఎవ్వరూ చెప్పడంలేదు.

. . .

రాపూరు వెంకటరత్నం నాయుడు 'సేఫ్‌జోన్'లోనే వున్నట్లుంది.

ఈ పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ ఎనిమిది తొమ్మిది; జనతా రెండుమూడు సీట్లు అభించవచ్చుననిపిస్తుంది. చూస్తుంటే జిల్లా ప్రజలు అవునూకను మడలు తరిమేస్తే వున్నారు. ★

16mm సౌండ్ ప్రొజెక్టరు అమ్మబడును

Bell & Howell (England) 16 MM ప్రొజెక్టరు మంచి కండిషన్‌లో వున్నది. వివరములకు—

సయ్యద్ జిలానిబాషా
వకీలుపేట
7/38, రంగనాయకులపేట
నెల్లూరు - 524001



సర్వేపల్లి నియోజకవర్గం

ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి

శ్రీ సి. వి. శేషారెడ్డికి

హస్తం గుర్తుపై మనఓటు ముద్రవేసి

మనప్రాంతానికి గత పదిహేనేళ్ళుగా నిరంతరం సేవచేస్తున్న వ్యక్తిని గెలిపించుకొందాము.



—సర్వేపల్లి నియోజకవర్గ ఓటర్లు.

నెల్లూరు రంగనాయకులపేట కార్పెంటర్స్ యూనియన్



పై యూనియన్ సర్వసభ్యసమావేశంలో యూనియన్ ప్రెసిడెంట్ వ్యాసం రాంబాబు, సెక్రెటరీ రామచంద్రయ్య తదితర సభ్యులు, ఇందిరా కాంగ్రెసు మద్దతు ప్రకటించిరి.

జమీన్ రైతు

ఏపార్టీకెన్ని సీట్లు?

(7వ పేజీ తరువాత)

దని అంటారు. ఆర్.ఎస్.డి.ఆర్. వైపు వ్యవహారం కాస్త దుమారేక్కింది; పాపిరెడ్డి గారు బాగా తీసుకుంటున్నారు. అయినా ఈ మార్పు రెండునుంచి మూడూ, మూడు నుంచి రెండూ అనే స్థానబలనాలవరకే నంటారు. ఇంత పెద్దవారు, బలవంతులకు సంబంధించి ఇంత్య మాటనడం విపరీతం గానే వుంటుంది; కాని వున్న పరిస్థితిని చెప్పకుండడం ఎట్లా?

ఆర్. డి. ఆర్. కు సంబంధించి కన పడదు, అంటకాలుకాదనే అసంతృప్తి మాత్రంవుంది. కొండయ్య విషయం అట్లా కాదు, అభిమానానికి మించిన వ్యతిరేకత కూడా కనపడుతుంది.

వీళ్లిద్దరి అభ్యర్థిత్వాలతో పోలిస్తే, సుందర రామయ్యది లెక్కలో కూడా రాని అభ్యర్థిత్వంగా వుండాలి. కాని అట్లా లేదు. కొత్త వారైనా గెలుపు సుందరరామయ్యదే అనే వాతావరణం, అనుకూలత తెచ్చుకోగలిగారు. ఉరకలు వేస్తున్న సామాన్య ప్రజల ఉత్సాహంతో అతను పరిగెత్తలేకున్నాడు కాని, అసాధారణమైన అనుకూలతం చెప్పితీరాలి నామినేషను వేసేనాటికి అతను ఎవరో; ఈనాడు జయం తనదే! కొండయ్య ఎన్నికాల దుష్ప్రచారం చేసినా, ప్రజల దృష్టిలో అభ్యర్థి ఇందిరమ్మ కాని, సుందర రామయ్య కాదు. రేపు విజయంకూడా ఆమెదే కాని, ఆయనది కాదు.

సుందరరామయ్య ప్రచారం ప్రారంభించినప్పుడు హరిజన గిరిజనాది బలహీన వర్గాల ప్రజల మధ్యకు మాత్రం పోగలిగి వుండేవాడు. ఈనాడు రైతులు, విద్యార్థులు, యువకులు తమంతట తాముగా వచ్చి సహకరిస్తున్నారు; గ్రామరాజకీయాల కారణంగా ఎంతోమంది రహస్యంగా సహాయపడుతున్నారు. రైతాంగంలో కూడా సుందరరామయ్య అభ్యర్థిత్వానికి [illegible] స్థానం కలగడం విశేషం.

అల్లూరు [illegible]లోని వట్టిపువాళ్ళు తదితర సన్నిహితులు [illegible] శ్రీ కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డికి పట్టువున్నదనేది జగద్విదితం. అటువంటి ఆదినారాయణరెడ్డిగారు, ఆనం వైరివర్గం, గాలి తీవ్రతను గమనించి, వారికి 'స్వేచ్ఛ'నిచ్చి తాను సర్దుకున్నారంటారు. నియోజకవర్గంలోని పరిస్థితికి ఇంతకంటే సూచిక ఏంకావాలి?

దగదర్తిలో జరిగిన ఆచార్య రంగా సభలో సుందరరామయ్యను ఒక ప్రశ్న అడిగారు- గెల్చిన తర్వాత ఇందిరమ్మకు మోచేయి చూపించవుగదా అని. దానికి ఆయన చక్కని సమాధానం ఇచ్చారు: "నేను ఇందిరమ్మ అధికారంలో వుండగా ఆమె పార్టీలో చేరలేదు. ఆమె కార్యక్రమంపట్ల వున్న విశ్వాసంవల్లనే, ఆమె పదవిలో లేనప్పుడు చేరాను." అన్నాడు సుందరరామయ్య [illegible]. ఇందిరమ్మ అధికారంలో వున్నంతవరకు ఆమెతోటి వుండి, తర్వాత ఆమెపార్టీకి ఎదురు తిరిగిన బాలకృష్ణారెడ్డి వంటి వాళ్ళను చూస్తే, ప్రజలకు అందరి మీద అటువంటి అనుమానం కలగడం సహజంగదా?

* * *

కోవూరులో పెళ్ళకూరు [illegible] చాల వ్యతిరేకశక్తులు పనిచేస్తున్నట్టుంది. నెల్లూరులో మార్క్సిస్టులు ఆనం వెంకటరెడ్డికి [illegible] పనిచేస్తున్నారంటే, వెంకటరెడ్డిగారు కోవూరులో వారికి ప్రత్యుపకారం చేస్తుండాలి. పాపిరెడ్డిగారుకూడా మార్క్సిస్టు అభ్యర్థి ప్రచారానికి [illegible]. వ్యక్తిగతంగా కొందరు రైతుల వ్యతిరేకత వుంది. సి పి ఐ స్వతంత్ర అభ్యర్థున్నారు. అయినా పరవాలేదు; పెళ్ళకూరు దివ్య మహత్తుగ [illegible]; గెలిచితీరుతారు.

* * *

నెల్లూరు ప్రతిష్ఠాకరమైన స్థానం. ఒక మాజీమంత్రి ప్రతిష్ఠకు, అంతకుమించి పాతికేళ్ళకుపైనుండి అవిచ్ఛిన్నంగా అధికారాన్ని, పెత్తనాన్ని చెలాయిస్తున్న ఒక కుటుంబ ప్రతిష్ఠకు సంబంధించిన సీటు. అంతేకాదు; పాలుత్రాగి రొమ్ముగుద్దినట్లు, క్లిష్ట సమయంలో కాంగ్రెస్‌ను వదలి, జనతాలో చేరిన వెంకటరెడ్డిగారి అవకాశవాదాన్ని నెల్లూరు పౌరులు ఆమోదిస్తారో అభిశంసిస్తారో రుజువు కావలసినసీటు. రాజకీయ కల్మషాలు, వ్యక్తిగతమైన మచ్చలులేని విద్యావంతుడైన యువకుడికి - అంటే కొత్తకు స్థానమిస్తారో, లేక పాతే బంగారం అనుకుంటారో తేలవలసినసీటు. ఈ విధంగా నెల్లూరులో అనేకమైన మౌలిక సమస్యలు ఆధారపడివున్నాయి.

టవున్లో ఎలక్షన్ పరిస్థితిని అవగాహన చేసుకోవడం, నిమిత్తంగా తేల్చి చెప్పడం సులభంకాదు. [illegible] జనమైతే అమాయకంగా బయటపడిపోతారు; టవున్లో మేధావులుగనక, వారి మనసుల లోతెక్కువ. అందువల్ల బయటకు కనపడే ధోరణులనుబట్టి మనం పరిస్థితులను అంచనా వేసుకోవలసి వుంటుంది. టవున్లో మార్పుమాత్రం కొట్టవచ్చినట్టు కనపడుతుంది; అది వెంకటరెడ్డికి ప్రతికూలమైన మార్పే. [illegible] ఉత్సాహవంతుల్లో, [illegible] ఆనంవాళ్ళకు సంబంధించి 1972కు 1978కి ఎంతో తేడా కనబడుతున్నది.

[illegible] గారు వెంకటరెడ్డి [illegible] కొన్ని రోజులనుండి వున్నమాట; ఈనాడు తద్వ్యతిరేకమైన ధ్వని వినబడుతున్నది. ఆ వ్యతిరేకమైన మాటలో ఈ రోజుకూ [illegible] ముస్లిం [illegible] (ఆయన [illegible]) ముస్లింలలో [illegible] న్నారు. అక్కడే వైశ్యఅభ్యర్థి [illegible] ఓట్లలో ఎక్కువభాగం వెంకటరెడ్డికే రావచ్చునంటున్నారు. అన్నీ వస్తాయనుకున్నా, వున్న వ్యతిరేకతతో ఈ అనుకూలత ఎంత? ప్రభుత్వోద్యోగులు ఆయనకు అనుకూలంగా వుండాలి; కాని లేరంటున్నారు. ఈ విధంగా ఏ వర్గాన్ని తీసుకున్నా కొరతగానేవుంది. వెంకటరెడ్డిగారు మాత్రం [illegible] యత్నంలో వున్నారు.

ఇక్కడ జనత, ఇందిరా కాంగ్రెస్ అనేదికాదు, నెల్లూరు ఓట్లు రాజకీయంగా కంటే; ఆనం అనుకూల, ప్రతికూల ఓట్లుగా చీలిపోతాయి. [illegible] కె. వి. సుబ్బారెడ్డి [illegible] పెద్దగా కృషి చేసుకుంటున్నారు; ఇందిరా గాలి అతనికి అండగావుంది. నెల్లూరుసీటు ఫలితం ఓట్లు లెక్కపెట్టేంతవరకు తెలుసుకోవడం [illegible] పలువురి అభిప్రాయం.

* * *

సర్వేపల్లిలో ఈవారంలో గునుపాటి [illegible] చేసినట్లే వున్నాడు. 'కొత్తయినా తననిర్మాణదక్షతను ప్రదర్శించుకున్నాడు, [illegible] రైతాంగంలో చీలిక తెచ్చాడు; [illegible]. "రావూరుకు పోయివుంటే బాగుండేది" అనే అభిప్రాయం భక్తవత్సలరెడ్డిలో ఏర్పడిందంటే, గునుపాటి ఎంత [illegible] వచ్చు. ఈనాడు ఎక్కువఓట్లు భక్తవత్సలరెడ్డి [illegible] గునుపాటికి [illegible] వారిద్దరిమధ్య పోటాపోటీలు

ఈ పోటీలో [illegible] గ్రామాల్లో వారి తరఫున [illegible] పూసుకున్నవాళ్ళు ఒక భ్రమలో వున్నారు. తమబలవంతంతో [illegible], ఈ [illegible] పెదవాళ్ళ తమకే ఓట్లు వేస్తారని వారి అభిప్రాయం. ఆ భ్రమలోనే గునుపాటి గెలుస్తాడంటే, భక్తవత్సలరెడ్డిగెలుస్తాడనే వాదోపవాదాలతో [illegible] సాగుతున్నాయి. [illegible] పోటీలో [illegible] సి. వి. శేషారెడ్డి చూస్తాంగదా!

* * *


గూడూరులో [illegible] గెలుస్తాడనేది అందరూ ఏకీభవిస్తున్న విషయం.

ఇక్కడ రాజకీయాలు విచిత్రాతివిచిత్రంగా వున్నాయి. నల్లపరెడ్డి [illegible] వున్నారు. శ్రీనివాసులురెడ్డి ప్రత్యక్షంగా తన పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారట. [illegible] నల్లపరెడ్డి అనుంగు చెలికాడు తూపిలి రామచంద్రారెడ్డి [illegible] వాతావరణంలో కనపడుతున్నారట. ఇందిరా కాంగ్రెస్ [illegible] ఎస్. వి. కృష్ణారెడ్డి [illegible] పట్టుకొని వున్నాడట. మొత్తానికి గూడూరు రాజకీయం ఎప్పుడూ గమ్మత్తుగా [illegible]!

* * *

వెంకటగిరి పరిస్థితే ఈ [illegible] వున్నాడు [illegible] స్వామిరెడ్డి [illegible]. జనతావాళ్ళు లెక్కేసుకుంటున్న మొదటి సీటిది. కాని [illegible] ఇందిరా గాలి [illegible], అక్కడా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి [illegible] వెంకటగిరి పరిస్థితి ప్రత్యేకమైనది, అక్కడ ప్ర[illegible]

—తరువాత 8 వ పేజీలో



సర్వేపల్లి నియోజకవర్గానికి

"జనతా పార్టీ" అభ్యర్థి

శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డిగారు

సహృదయుడు

ప్రతిపక్షులయెడలగూడ మిత్రభావమును పెంపొందించుకొన్నవ్యక్తి. చిన్న, పెద్ద అందరు చనువుగా ఆయనవద్దకువెళ్ళి వారివారి సమస్యలు చెప్పుకొనుటకు అస్కారముగల ప్రజాసేవకుడు.

సెంట్రలుబ్యాంకు ఛైర్మెన్‌గాను, జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులుగాను, సహకారరంగంలో వారు చేసినకృషి అందరకు తెలిసినదే, ఇందుకూరుపేట పంచాయతీ సమితి అధ్యక్షులుగా, సమితి పురోభివృద్ధికి వారుచేసినకృషి ప్రత్యేకముగా చెప్పుకొనదగినది. కావున దయచేసి

మీ పవిత్రమైన ఓటును

వారికిచ్చి వారిని గెలిపించవలసినదిగా ప్రార్థన.

భవదీయులు

సర్వేపల్లి నియోజకవర్గ ఓటర్లు.

నోవోపాన్ ఇండియా లి.,

సికింద్రాబాదు

పబ్లికుకు ఈక్విటీ షేర్లు అమ్మబడును. దరఖాస్తులు, ఇతర కంపెనీ వివరములు ఈ క్రింద కనపరచినచోట్ల దొరకును.

1. ది ఆంధ్రబ్యాంకు ట్రంకురోడ్డు, నెల్లూరు

2. సిండికేట్ బ్యాంకు, బృందావనం, నెల్లూరు

3. ఇండస్ట్రీస్ డెప్యూటీ డైరెక్టరు ఆఫీసులో

పై షేర్లు కొనుటకై 1978 ఫిబ్రవరి 14 తేదినుండి ప్రారంభం.

26—2—78 ముగింపు తేది

షేర్లు కొనటకు పూర్తి అయిన 26—2—78 నకు ముందే అమ్మకు నిలుపుదల చేయబడును. ఈ సదవకాశమును వెంటనే వినియోగించుకొనడము ఉత్తమమార్గం. ఈ పరిశ్రమ కంపెనీలో షేర్లుకొని ఉద్యమానికి తోడ్పడుతూ వ్యాపారాన్ని సాగించి సాయంచేసి సహాయం చేసినవారు కృతజ్ఞులం!

నోవోపాన్, కొయ్యనూగుతో తయారగు పలకలు

కొయ్య దొరుకుట కష్టసాధ్యమైనది.

అంతర్జాతీయముగా నోవోపాన్ దినుసులకు డిమాండు ఎక్కువగుచున్నది.

నోవోపాన్ ప్రపంచమంతటను ఫలప్రదముగ వ్యాపించియున్నది.

నాయుడుపేట గ్రామపంచాయితీ కార్యాలయము

తేది 10-2-78

వేలము ప్రకటన

నాయుడుపేట గ్రామ పంచాయితీలో 1978-79 సంవత్సరమునకు (అనగా తే 1-4-78ది నుండి తే 31-3-79ది వరకు) ఈ దిగువ తెలిపిన హక్కులను తే 28-2-78ది మంగళవారము 1-30 గంటలకు నాయుడుపేట గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద పంచాయితీ కార్యనిర్వాహణాధికారి గారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలముపాట పాడదలచినవారు వాటికెదురుగా చూపిన ధరావత్తును చెల్లించి, 1వ అయిటమునకు రు 15000లు రెండవ అయిటమునకు రు 5000లు 3,4,5,6 అయిటములకు రు 2000లకు తక్కువలేకుండా స్థిరాస్తి సర్టిఫికెట్టు దాఖలుచేసి పాటలో పాల్గొనవలయును. మిగతవిషయములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వరుస నెంబరు	పాటల వివరము	చెల్లించవలసిన ధరావత్తు
1.	బస్టాండువద్దగల కాఫీ హోటలు భవనమునందు హోటలు పెట్టి ఉపయోగించుకొను హక్కు	రు 1000/-
2.	బస్టాండువద్దగల కాఫీహోటలు భవనము ముందుగల స్టాల్సు నందు, వక్కకొట్టు, ఫ్యాన్సీషాపు, బీడికొట్టు, సోడాషాపు వుంచి నిర్వహించుట	200/- (ప్రతికొట్టుకు)
3.	బస్టాండువద్దగల మంగలిషాపు కొట్టునందు షౌరశాల యుంచి నిర్వహించుకొను హక్కు	100/-
4.	బస్టాండునందు రుసుములు వసూలు చేసుకొను హక్కు	200/-
5.	కూరగాయల మార్కెట్టునందు రుసుములు వసూలుచేసు హక్కు	100/-
6.	మాంసము మరియు చేపల మార్కెట్టునందు రుసుములు వసూలు చేసుకొను హక్కు	100/-
7.	దర్గావద్ద జరుగు అమీర్ షావలి గంధోత్సవము సమయమున రోడ్డు మార్జినుపై పెట్టు అంగళ్ళపై రుసుములు వసూలు చేసుకొను హక్కు	10/-

బి వి. రమణయ్య
కార్యనిర్వహణాధికారి
నాయుడుపేట గ్రామపంచాయితీ.

నెల్లూరు నియోజకవర్గ ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి

కె. వి. సుబ్బారెడ్డి కే



గుర్తుపై మీ ఓటుముద్ర

యువకుడు, విద్యావంతుడు, ఉత్సాహవంతుడు అందరికి అందుబాటులోనున్న వ్యక్తి మన శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (ఇందిరాకాంగ్రెస్) హస్తం గుర్తుతో మన సింహపురి పట్టణము నుండి పోటీ చేయుచున్నారు. మన పవిత్రమైన 'ఓటును' వారికివేసి గెలిపించవలసిందిగా మన సింహపురిప్రజలను మనవిచేసికోరుచున్నాను.

భవదీయుడు— యం. వి నరసింహం

$4\frac{1}{2}$'' రిగ్గులు

గ్యాస్ బోరింగ్ ద్వారా బావులలోను, నేలపైనను $4\frac{1}{2}$'' రిగ్గు బోరింగ్ వేయగలము. అవసరమున్నవారు వెంటనే సంప్రదించండి. సీజను ఆరంభమైనది.

యస్. యస్. రఘురామరెడ్డి
ఎం. ఎస్‌సి.,
జియాలజిస్టు,
C/o.. కె. విశ్వనాథరెడ్డి. బి. ఇ.
డివిజనల్ ఇంజినీర్ NTS
326/28, సగిలవారివీధి - పత్తేఖాన్‌పేట-నెల్లూరు-3

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయితి కార్యాలయము

నెల్లూరుజిల్లా తే 15-2-78ది

వేలము మరియు టెండర్ల ప్రకటన

బుచ్చిరెడ్డిపాళెం గ్రామపంచాయితి కార్యనిర్వహణాధికారి గారిచేగాని వారి అనుమతిపొందిన వారిచేగాని యీ క్రింద వుదహరింపబడిన వేలములు గ్రామపంచాయితి కార్యాలయమువద్ద తే 1-3-78 ది బుధవారము సాయంకాలము 3-00 గంటల నుండి జరుపబడును. మరియు క్రింద వుదహరింపబడిన పనులు చేయుటకు తే 1-3-78ది బుధవారము సాయంకాలము 4-00 గంటల వరకు పంచాయితి రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల వద్దనుండి సీల్డ్ టెండర్లు తీసుకొనబడును. సదరు వేలములు, టెండర్లలో పాల్గొనదలచినవారు ఆయా అయిటములకు ఎదురుగా కనుపరచిన ధరావత్తుసొమ్ము చెల్లించి వేలములయందు, టెండర్లయందు పాల్గొనవలయును. ఇతర వివరములు పంచాయితి కార్యాలయము పనిచేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

వ. నెం.	వివరము	ఎస్టిమేటు	చెల్లించవలసిన ధరావత్తు
1.	1978-79వ సంవత్సరమునకు కూరగాయలు, మత్స్య మాంసముల మార్కెట్టులో రుసుము వసూలుచేసుకొను హక్కు వేలము.	-	200/-
2.	1978-79వ సంవత్సరమునకు పంచాయతి బస్టాండు నందు రుసుము వసూలు చేసుకొను హక్కు వేలము.	-	100/-
3.	1978-79వ సంవత్సరమునకు మార్కెట్టువద్ద రూములు 1 నుండి 5 వరకుగలవి మరియు శ్రీ కోదండ రామస్వామి వారి వద్దనున్న రూములు రెండు లీజు వేలము.	-	50/-
4.	పంచాయతి యేరియాలో తే 16-4-78ది నుండి జరుగు శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవముల సమయములలో రోడ్డు మార్జినులలో తాత్కాలికముగా పందిళ్ళు వేసుకొని అంగళ్ళు పెట్టుకొనువారి వద్దనుండి రుసుము వసూలు చేసుకొను హక్కు వేలము.	-	100/-
5.	పంచాయతి పాత న్యూస్‌పేపర్ల వేలము	-	10/-
6.	పంచాయతి కాలాతీత నిరుపయోగమైన ఇనుప మరియు ఇతర సామానుల వేలము.	-	10/-
	పనులకు టెండర్లు		
7.	రహమత్ హోటలు వద్ద నుండి P W D పొరుదల కాలువ వరకు డ్రైన్ నిర్మాణము	10,000/-	500/-
8.	పంచాయతి బస్టాండుకు ఉత్తరపువైపు రివిట్మెంటు రిపేరు మరియు ప్లాస్టరింగ్ చేయుట	2000/-	100/-

వి. క్రిష్ణయ్య, బి. ఎ.,
కార్యనిర్వహణాధికారి,
బుచ్చిరెడ్డిపాళెం గ్రామ పంచాయతి

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీకొనసాగింపు)

పేలాదిగా జనంరావడం కాసుకాంగ్రెసు కొక సమస్యగావుంది. అది అభిమానమా, లేక కేవలం ఏదో ఆదుర్దాకొద్దీ రావడమా అన్నది వారికి అంతుచిక్కినట్లులేదు. సభలకు వచ్చినవారంతా ఓటువేసేవారుకారని, ఈ ఓట్లు రావాలని వచ్చేవారిసంఖ్య తక్కువగాలేదని వారంటున్నారు; కానీ లోపల లోపల బెదురు బెదురు మంటూనే ఉన్నట్లుంది.

ఈసారి ఎన్నికల్లో మరొకప్రత్యేకత— పెద్దతలలన్నీ ప్రమాదంలో చిక్కుకొన్నాయి; జనతా, ఇందిరాకాంగ్రెసు, కాసు కాంగ్రెసు నాయకులు ఒకర్నొకరు ఓడించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు డాక్టర్ చెన్నారెడ్డితో వందేమాతరం రామచంద్రారావు బలంగా ఢీకొంటున్నారు. ఈ వందేమాతరం చేతుల్లో మహామహానాయకులు ఓడిపోయారు. చెన్నారెడ్డిగారినే ఎన్నికల పిటిషన్లో ఓడించినవారు ఆయన. ఇది గట్టిపోటీ! అట్లాగే గిద్దలూరులో పిడతల రంగారెడ్డి పరిస్థితి సెడతలపెట్టింది. గెలుపు ఓటములమాట అటుంచి, పోటీ మాత్రం బలంగావుంది. సిర్పూర్‌లో కేశవులుపరిస్థితి అట్లాగేవుంది. కె. వి. నరసప్పకూడా గట్టిపోటీనే ఎదుర్కొంటున్నారు. రామమల్లు, అంజయ్య పరిస్థితి అంతంతమాత్రంగానే వుంది. జె. చొక్కారావుకుకూడా బలమైన పోటీపెట్టి, ఎట్లా అయినా ఓడగొట్టాలనే పట్టుదలతో కృషి చేస్తున్నారు.

ఒక్క ముఖ్యమంత్రి వెంగళరావుగారు మాత్రం ప్రత్యర్థులెంత హడావుడి చేసినా గెల్చితీరాడని అంటున్నారు. కవి కాళోజీ నారాయణరావు ఆయనతో పోటీకి తలపడ్డారు. ఆయనకు విప్లవవాదులేగాక, జనతా వగైరా పార్టీలుకూడా మద్దతునిస్తున్నాయి; కానీ వెంగళరావుగారు సులువుగానే గట్టెక్కవచ్చునని తెలుస్తోంది.

వ్యవధి ఒక్కవారమే ఉన్నా, ఇంకా స్పష్టమైన చిత్రం వీర్పడక పోవడం ఆశ్చర్యంగావుంది. ★



బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్.,
1-2-3, దోమలగుడ, హైద్రాబాదు-29
ఫోనులు 64145 & 64136

—అథరైజ్డు డీలర్లు—

బాబు ఎలక్ట్రానిక్స్
కావువీధి - నెల్లూరు
Phone: 1212

జమీన్‌రైతు చందా

సంవత్సరంచందా	రు. 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు. 00-50

కవిత్రయజయంతులు (6వ పేజీకొరవ)

ఏదో చెప్పాలని తాపత్రయపడుతుంది. ఐనా తను మాట్లాడలేదు. చెప్పాలనుకొన్నది చెప్పలేం తనం లోంచి, ఆ పిండాలను కొన్నది విపింఛాలి మూగతనంనుంచి నాటకశిల్పం పుట్టుంది.'' — ఈ విధంగా నాటకాన్ని నిర్వచించారు భుజంగరాయ శర్మగారు.

తర్వాత వస్తువునుగూర్చి - ''ఏ సాహిత్యానికి, ఏ యుగానికి చెందిన సాహిత్యానికైనా వస్తువు మనిషి. మనిషి బాధలు, ఆవేశాల, కన్నీళ్ళు, నవ్వులు, పెరుకున్న రాగద్వేషాలు, నైర్యం, దౌర్బల్యం-ఇవన్నీ కావ్య వస్తువులు; ఇవి మాత్రమే కావ్యవస్తువులు. నీతి చంద్రికలో పశువక్ష్యాదులతో కథనడిపినా, వాటిలోనూ మానవత్వాన్ని కల్పించాడు; సర్వత్రాన్నే వాటికి అంటగట్టాడు మనిషి''– అన్నారు.

మనిషి బాహిర లోకానికంటే అంతర లోకాన్ని ఎంత చక్కగా చిత్రిస్తే ఆ సాహిత్యం అంత గొప్పదవుతుంది. దృశ్యకావ్యానికి శ్రవ్యకావ్యానికి ప్రధానంగా ఉన్న తేడా ఇదే. దృశ్యకావ్యం మనిషి లోపలిలోపల్ని చిత్రిస్తుంది; బాహిర లోకాన్ని వర్ణించలేదు. శ్రవ్యకావ్యం రెంటినీ చెయ్యగలదు. మనిషి అంతరలోకాన్నిమాత్రమే ప్రతిబింబించే నాటక శిల్పాన్ని శ్రవ్యకావ్యానికి అన్వయించుకోవడంలో విశిష్టతవుంది. అది నన్నయలో చాలా చోట్ల దర్శనమిస్తుంది– అన్నారు శర్మగారు.

అందుకు ఆయన ఉదహరించినఘట్టం- కుమారాస్త్ర విద్యాప్రదర్శన సందర్భంలో కర్ణుని వర్ణన. ప్రదర్శనానంతరం అందరూ అర్జునుణ్ణి అభినందిస్తున్న సమయంలో, రంగద్వారంలో ఒక యువకుడు ప్రవేశించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ యువకుణ్ణి నన్నయ–

''పాలప్రాంశునిలోద్యచ్ఛక్తుడు
తర్వాత్కుండలోద్భాసితన్
నాలాక్కప్రతిమున్ శరాసనధరన్
బద్ధోగ్రనిస్త్రింశు శౌ
ర్యాలంకారు సువర్ణవర్ణు మనః
గర్వాఖ్యున్ జగత్కర్ణ పూ
ర్ణారోద్గుణుఁ బాదిచూపఁగు
ప్రభూతాత్యుగ్రైరత్నుకున్''

అని నన్నయ వర్ణనకాదు, ఆ ప్రేక్షకుల దర్శనం. అన్నివేల జతలకళ్ళకు అతనెలా కనబడ్డాడో నన్నయ చిత్రించాడు. శ్రవ్యకావ్యంలో నాటకశిల్పం అభివ్యక్తమయ్యేసలో ఇదొకటి. పోతే, ఇందులో వ్యాఖ్యాన నిరపేక్షంగా కర్ణునినైజాన్ని గ్రహించి పాఠకుడికి వదిలిస్తున్నాడు నన్నయ. సాధారణంగా శ్రవ్యకావ్యాల్లో గ్రహణలేకాని సంభాషణలుండవు. ఆ సందర్భంలో సగ్గా కర్తకనోట ఏమాట రాతే వ్యాసాయో, అవేకవి చెప్పడు; వాటి సారాంశం చెప్తాడు; అప్పుడతని మనస్థితి ఎలావుందో వర్ణించిచెప్తాడు. దృశ్యకావ్యకర్త తన పాత్రనోట ఏమాట వస్తుందో దాన్నే పలికించాలి. నాటకానికి ఊపిరి సంభాషణలుండాలి; శ్రవ్యానికి ప్రాణాలు కావాలి. ఒక శ్రవ్యకవి తన కావ్యంలో సంభాషణలు జొప్పిస్తే, అది నాటకశిల్పాన్ని పోషించడమన్నమాట. దీన్ని పనాపట్టుకు తీసుకెళ్ళిన వాడు తిక్కనే అయినా, మార్గం చూపిన వాడు నన్నయ – అన్నారు భుజంగరాయ శర్మ.

శర్మగారు ఒకటికి ఘట్టాన్ని తీసుకొని, అందులోని నాటకీయతను నాటకీయంగా వర్ణించి చెప్పారు. అటువంటి ఘట్టాలు-అంతకుమించిన నాటకశైలిగల్గిన పద్యాలు – నన్నయ భారతంలోనే ఎన్ని లేవు? శర్మగారు మరింత పరిశ్రమించి ఉంటే, ఉపన్యాసం మరింత విస్తృతంగా ఉండేది.

మిగతా సభ సమీక్ష వైపారం. ★

జిల్లావార్తలు
(6వ పేజీ కొరవ)

కలిసి వెకలబోగా, నవ్వితిని అదుర్మార్గులు కాలికి బుద్ధిచెప్పారని; ఆ అమ్మాయి ముళ్లపొదలో పడివుండినదం ఆ విద్యార్థి వ్రాస్తున్నాడు.

ఇది నిజమా? నెల్లూరికి నాలుగు మైళ్ళలో అంత దారుణం రాక్షసం జరిగితే, పోలీసు ఫిర్యాదు చెయ్యలేదా? చేసినా పట్టించుకోలేదా?

కావలి మునిసిపాలిటీలో 22 వేలు స్వాహా!

కావలి మునిసిపాలిటీలో రు 21,673 లు స్వాహాఅయిపోయింది. ఈ స్వాహా ఒక్క నాటిదీ ఒక్క నెలదీ కాదట; దాదాపు రెండేళ్ళగా కొంచెం కొంచెం బొందేస్తూ, మొన్న బయటపడేనాటికి అంత మొత్తమై కూర్చుంది. 4 తేది పోలీసుకు ఫిర్యాదుచేశారట.

ఎం. సుబ్బయ్యఅనే బిల్ కలెక్టరు హెచ్చుతక్కువ రెండున్నరేళ్ళుగా కావలి మునిసిపాలిటీలో పనిచేస్తున్నాడు. ఆయన చేసిన స్వాహానే ఇది– అని అనుమానిస్తున్నారు. సుబ్బయ్యమొన్న జనవరి నెలాఖరులో గూడూరు మునిసిపాలిటీకి పరస్పర బదలీక్రింద ట్రాన్స్‌ఫరయ్యాడట. అతని స్థానంలో వి. కృష్ణయ్యను బిల్‌కలెక్టరుగా వేశారు. సుబ్బయ్య లీవ్ అయిపోయిన తర్వాత, సుబ్బయ్య బిల్లుపుస్తకాలు తనిఖీ చేయగా ఈ స్వాహా సుద్దంగా బయటపడిందట.

బిల్లుల కలాకా లెక్కపక్కలను ప్రతి రోజూ రెవెన్యూ ఇన్స్‌పెక్టరు చెక్‌చేస్తాడు; వారానికొకసారి ఇద్దరు గుమాస్తాలు తనిఖీ చేస్తారు. పోయిన సెప్టెంబరు, అక్టోబరు నెల్లో ఆడిట్‌కూడా జరిగిందట. ఐనా ఈ స్వాహాను వాళ్లెవరూ కనుక్కోలేకపోవడం ఆశ్చర్యం కల్గిస్తుంది. ఇప్పుడు ఉద్యోగి మారి, లెక్కలన్నీ వెరిఫికేషనుకు వచ్చేసరికి ఈలోటు బయటపడింది. ఆ డబ్బు తాను వాడుకొన్నట్టు సుబ్బయ్య ఒప్పుకొన్నాడట.

సుబ్బయ్య 9, 10 వార్డుల్లో బిల్‌కలెక్టరుగా పనిచేస్తూ పన్నుల రివిజన్ లో వాల్యుయేషనాఫీసరుతో చెప్పి, పన్నులు తగ్గింపచేస్తానని నమ్మబలికి, దాదాపు ఐదారువేలు లంచాలుకూడా తిన్నాడట; అతనికి త్రాగుడు, కోడిపందేలు వగైరా దుర్వ్యసనాలున్నాయట; లోగడ గూడూరు మునిసిపాలిటీలో ఉండగాకూడా ఒకటి రెండుసార్లు డబ్బు కాజేశాడని అనుకొంటున్నారు.

మొత్తంమీద ఈ స్వాహా వ్యవహారమంతా చిత్రంగావుంది. ఒక బిల్లు కలెక్టరు రెండున్నరేళ్ళుగా డబ్బు తినేస్తుంటే కనుక్కోనంత గుడ్డితనంగా అందరూ నిర్వాకులుగా అసమర్థంగావుందా కావలి మునిసిపాలిటీ? పోనీ ఆడిటర్లయినా కనుక్కోలేకపోయారంటే ఏమనుకోవాలి? ఆ ఉద్యోగి బదిలీ అయినప్పుడు అతని లెక్కల్ని కమిషనరు తనిఖీ చెయ్యలేదా? చెయ్యకుండానే లీవ్ చేశాడా? సుబ్బయ్య చేసింది ఎంతనేరమో, వీరి నిర్లక్ష్యంకూడా అంతే నేరం. అన్నీ దర్యాప్తు జరగాల్సిన విషయాలే!

కావలి మార్కెటింగ్‌కమిటీ

కావలి అగ్రికల్చరల్ మార్కెటింగ్‌కమిటీకి ప్రభుత్వం సరికొత్తగా అర్హత సభ్యులను నియమించింది. నెల 8 తేదీ కార్యవర్గం ఎన్నికలజరిగింది. కార్యవర్గం – శ్రీ పి. సీతారామరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ దగ్గుబాటి బాలయ్య ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

మార్కెటింగ్ కమిటీ పొగాకు రైతులకు ప్రాధాన్యం ఇచ్చిపెట్టి మార్కెట్టులోగా మార్కెటువసతులు కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నారట.

సూళ్ళూరుపేట సూపర్ మార్కెటు

సూళ్ళూరుపేట సూపర్‌మార్కెటులో బియ్యం, గోధుమలు, రవ్వ సరఫరా చెయ్యడంలేదని, సభ్యులుగానీ డైరెక్టర్లుగానీ పట్టించుకోవడమే లేదని ఫిర్యాదు చేస్తున్నారు. సూపర్‌మార్కెట్టు సాధారణ జనానికి ఉపయోగపడకపోతే ఇంకెందుకండీ? ★

పంచాంగం

ముహూర్తము

ఫిబ్రవరి 19, 20, 23, 24 తేదులు పెళ్ళిముహూర్తములు.

ఫిబ్రవరి తిథులు

18 శని	ఏకాదశి రా 12-48 గం వ. భీష్మ ఏకాదశి	
19 ఆది	ద్వాదశి రా 2-50 గం॥వ.	
20 సోమ	త్రయోదశి తె 4-41	,,
21 మంగళ	చతుర్దశి తె 6-18	,,
22 బుధ	పూర్ణిమ పూర్తి	
23 గురు	పూర్ణిమ ఉ 7-14	,,
24 శుక్ర	బహుళపాడ్యమి ఉ 7-56	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి ★

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 25—00
6 మాసములకు	రు 13—00
విడిప్రతి	రు 00—50




వెంకటగిరి నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి

తరతరాలుగా వెనుకబడిన నియోజకవర్గమునకు అభివృద్ధి సాధించినవ్యక్తి. శాసనసభలో ప్రతినిత్యం ప్రజల అవసరాలను ప్రతిధ్వనింపజేసి, జిల్లాకు ప్రతిష్ఠ చేకూర్చినవ్యక్తి శ్రీ శ్రీనివాసులురెడ్డికి మీ నియోజకవర్గంలో



ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా

హస్తం గుర్తుపై

మీ ఓటుముద్రనువేసి విజయం చేకూర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

తాటిపర్తి వెంకురెడ్డి
మద్దాల శ్రీనివాసులురెడ్డి
వజ్జా లక్ష్మీనారాయణరెడ్డి
ఈగా పుల్లయ్య.

వెందోడు

Andhra Pradesh State Electricity Board
Operation Circle, NELLORE.

TENDER NOTICE

Separate sealed tenders are invited from the registered contractors, for the following works:-

Sl. No.	Name of the work	Cost of Tender	Last date for selling tender specification.	Last date for receipt of tenders	Date of Opening of tenders	Approximate value of the work (Rs.)
1.	Construction of Single 'E' type quarter at 33 / 11KV Sub-Station Muppavaram, Addanki Taluk, Prakasam Dist.	10-40	4-3-78	6-3-78 Up to 3 P M	6-3-78 Up to 4 P M	56, 200
2.	Construction of '2F' type quarters 2 Blocks at 33/11KV Sub-Station Muppavaram, Addanki Taluk, Prakasam Dist.	10-40	4-3-78	6-3-78 Up to 3·00 P M	6-3-78 Up to 4·00 P M	1,72,000
3.	Construction of '2 G' type quarters 2 Blocks at 33/11KV Sub-Station Muppavaram, Addanki Taluk, Prakasam Dist	10-40	4-3.78	6-3-78 Up to 3-00 P M	6-3-78 Up to 4-00 P M	1,35,600

Copies of the tender specifications can be had from the Office of the Superintending Engineer/Operation Circle, A P S E Board, Nellore, from 17-2-1978 during the office working hours on remittance of specification cost by way of crossed demand draft in favour of "Chief Accountant/Expenditure, A P S E Board, Nellore-524 003", payable at State Bank of India, Nellore.

The Cost of the document will not be returned under any circumstances.
This department is not responsible for any kind of postal delay.

(Sd) V. V. REDDY
Superintending Engineer,
Operation : Nellore

Telo Phone : 398 & 718
Grams : Operation

'హిస్పా'ను నివారించుకోవాలి

ఇప్పుడు నాలుగు సంవత్సరాలుగా మన జిల్లాలో హిస్పా విపరీతంగా వరి పైరును ఆశిస్తూంది. ఈ పురుగు మొలక గొలుసులు, నర్సాలు, దొంగనంబర్లు ఐ ఆర్. 20 వగైరా అన్నిరకాలనూ ఆశిస్తుంది. వరి తరువాత వరి వేయడంవల్ల, సామూహికంగా అందరూ ఏకసమయంలో దీని నివారణ కృషి చేయకపోవటంవల్ల మందును సిఫార్సు చేయబడిన మోతాదులో వాడకపోవటంవల్ల నిస్పృహతోనందువల్ల చేతితో సక్రమంగా మందును వాడకపోవటంవల్ల, పొలం గట్లపైవుండే గడ్డిపై మందు చల్లకపోవటంవల్ల ఈ హిస్పా పురుగు బాగా విపరీతంగా పెరిగిపోతూవుంది.

ఈ పురుగు నీలిచాయతో కూడిననలుపు వర్ణంగా కాని ముదురు నీలివర్ణంగాకాని వుంటుంది. దీనిముందరి జత రెక్కలమీద ముళ్ళు వుంటాయి. ఈ పురుగుపిల్లలు (గ్రబ్బు) తెలుపు, పసుపు వర్ణంకలిగి వుంటుంది.

ఇది రెండుదశలలో కూడా ఆకులకు హాని కలగజేస్తుంది. ఆకు పొరలలోనికి తొలుచుకొనిపోయి, ఆకుపచ్చని పదార్థాన్ని నిలువుదారాలు ఏర్పడేటట్లు తింటుంది. ఆకుమీద తెల్లని సమాంతరదారాలు ఈ పురుగు ఉనికిని తెలియచేస్తాయి.

పి. బాలసుబ్రహ్మణ్యం
(వ్యవసాయశాఖ డిప్యుటీడైరెక్టరు)

తల్లి పురుగు ఆకు కొనలలో గుడ్లను పెడుతుంది. ఇవి ఐదు రోజుల్లో ఎదిగి (తెలుపు. పసుపు వర్ణం కలిగి) పచ్చని పదార్థాన్నిగోకి హానిచేస్తాయి. ఈ దశలో 10-12 రోజులుంటాయి. నిద్రావస్థలో 7-10 రోజులుంటాయి. 20-25 రోజులలో ఒక జీవితకాలం ముగిస్తుంది. వరిపంట కాలంలోనే 3-4 తరాలహిస్పా ఉత్పత్తి కావడం జరుగుతుంది.

నివారణ

1. నాటేముందు ఆకు చివరలను కోసి వేయాలి.

2. బి. హెచ్. సి. 50 శాతం- 2 కిలోలు 200 లీటర్ల నీటిలో, లేక

3. ఫెన్‌ట్రోథియాన్ 50 శాతం- 300 మి. లీ. 200 లీటర్ల నీటిలోకాని, లేక

4 మలాథియాన్ 50 శాతం -500 మి. లీ. 200 లీటర్ల నీటిలో కాని, లేక

5. ప్యారాథియాన్ 50 శాతం - 300 మి. లీ. 200 లీటర్ల నీటిలోకాని, లేక

6. కార్బరిల్ 50 శాతం -1 కేజి 200 లీటర్ల నీటిలో స్ప్రే చేయాలి. స్ప్రే చేసిన 15 రోజుల తరువాత మరొకసారి స్ప్రే చేయవలసి వుంటుంది.

7. ప్యారాథియాన్ 2 శాతం –8 –10 కిలోల చొప్పున. లేక

8. బి. హెచ్. సి. 10 శాతం – 10 –12 కిలోల చొప్పునకాని డస్టు చేయవచ్చు. ★

శివారెడ్డి పద్యాలు

కవిత్రయజయంతి

తేరబోసినారు తిక్కన ఎర్రన్న
నన్నయ్యలను గూర్చి నిన్న మొన్న
బొనహాల్లో గొప్ప తేనెటీగిందుంచె
పొయ్యి నేనగూడ పొట్టబట్ట!

భారతమంటే తెలుగుల
ఆరాధన గ్రంథరాజమతిశయోక్తిగా
నేరదు, యీ కవిగాడికి
గారాబము భుక్తి ముక్తి గంపెడు శక్తి!

తిక్కన యీ నీ రచనల
చక్కదనము నెందుగాన చదివేకొద్దీ
మక్కువ ప్రతిపద్యంలో
చక్కెరబోదిపావు కలము సాగించావు!

నన్నయ ఎర్రాప్రెగడల
చిన్నచూపుబుజ్జి వారు సిద్ధహస్తులే
అన్నిట, యైనా యీ తి
క్కన్న పోలేదు వారిదరి యొకటిరూ!

పెద్దపెద్ద తలల పెర్లెందుకొచ్చింది
యెవ్వరేవరిజన్మ లెత్తివైంది
భాంతాన్నికదిరి తెలుగోశాధిప
దొడ్డపేర్చు జియనరెడ్డి! సిరి!

ఇంతచదువు చదివి యిన్నిన్ని డిగ్రీలు
కొట్టుకొని, పాతఫక్కి
పోకుజెయుచు, పుయపు స్నో నూటు బూటెయుచు
నవ్వతాడురెడ్డి! నాగరికులు!

కీ. శే. తిక్కవరపు ప్రాశస్త్యమునరెడ్డి
అనవాలు యీ జయంతి తిక్క
నంచె రామిరెడ్డి అలాగెవ్వొంగి
పొయ్యెవాడు కీర్తిపుంజమతడు!

బ్రౌణ చర్చ

బందినాగరాజు బంగోరెకి మధ్య
పెద్దపోరు వాకొచ్చె రద్దిరచ్చ
పత్రికల్లో బ్రౌను పాండిత్యమునుగూర్చి
ఏదో చర్చవచ్చె చీదిలోన!

కన్నుమూసి బ్రౌను కలకాలమయ్యింది
అయ్య పెద్దమనిషి ఆదుసులోకి
ఏలదించుతారు ఎ. దగ్గ యీ పీకు
లాట, దీనవచ్చె లాభమేమి?

తగలరాబోట తగిలించ అస్పత్రి
పాలు, సెపికొక్కై తె వేలుజర్చు

వర్ధమేళ ఏదో వచ్చింది పోసింది
గుంటూరాడకంది గొప్పకొరకు

ఫేయిలు, పాసు

ఎన్నికల్లోనేచు ఎగ్గాడినేపన్లా
ఫెయ్యిలెవరా పాసయ్యెదెవరా
హిద్బృతగ్గునేను వచ్చెవారంరాస్త
రెస్టుదీసుకుంట రెడ్డినాలు!

గండవరం హనుమారెడ్డి

స్వాతంత్ర్య సమరయోధుడు,
నీతి నిజాయితీకి పేరు, నేనంటెంతో
ప్రీతి, కాంగ్రేసుభక్తుడు
యీతరముకు, కన్నుమూసెనే
అయ్యయ్యయ్యో!

రక్షణమంత్రి

బలిసినాడు మనిషి బాగపైనైనాడు
కాంగిరేసుపార్టి కాకజమున
పాపమనక యిప్పుడూపాలు బెకలాడు
రాజ్యసువ్యతారు రక్షమంత్రి? ★

అశనిసంకేత్

(13వ పేజీ తరువాత)

ప్రారంభమైన ఆమె దాంపత్య జీవితంలో కరువు ప్రవేశించి ఆమెను మానసికంగా కృంగదీస్తుంది. ఆ మానసికా వేదనకు పరాకాష్ఠ ఆమెపై జరిగిన మానభంగ యత్నం. ఈ పరిణామాలను దర్శకుడు క్రమంగా సహజంగా తీసుకొస్తాడు. కావలసినంత కష్టాల్లో కాపురంచేస్తున్నా ఇంటికి బ్రాహ్మణుడు అతిధిగా వచ్చేసరికి ఆమెలోని భారతీయత అలర్ట్ ఆదరిస్తుంది. అది చివరి వరకు ఆమెలో వుంటుంది- ఎంత భాగ్యులవుతున్నా! సత్యజిత్ రే లోని భారతీయత అని ప్రత్యేకించి చెప్పుకొనేది ఇదే


ఈ చిత్రానికి నేపథ్యం బెంగాల్ కరువే అయినా ఇతివృత్తం రెండవ ప్రపంచ యుద్ధం. అందువల్లనే దీనిపేరు 'అశని సంకేత్' (Distant Thunder) అయింది. ఆ దూరపుటురుములకు పేద జనం అదిరి బెదిరి చెల్లాచెదరై పోవడం ఈ చిత్రంలో ప్రధానాంశం. ఆ ఉరుము వాళ్ళకింద నేరుగా పడదు. ఎక్కడో దూరాన పడ్డా, దాని ప్రభావం వీళ్ళమీద వ్యగ్రంగా ఉంటుంది. అంతటి బంహీన ప్రజలు ఈ దేశానివి-అంటాడు సత్యజిత్ రే. ★

మీ ఇంజన్ నిరాటంకంగా పనిచేసేందుకుగాను అసలైన కిర్లోస్కర్ విడిభాగాలే కావాలనండి.

నకిలీ విడిభాగాలు మీకున్న మంచి ఇంజన్ యొక్క పనితనానికి చెరుపు చేస్తాయి. నెమ్మదిగా దాని సామర్థ్యాన్ని తగ్గిస్తాయి.
అసలైన ఫలితం? మీ పంటలకు తగినంత నీటి సరఫరా లేక పోవడం. అంతేగాక, చీటికి మాటికి రిపేర్ల కోసం ఖర్చు... దాంతో మీ జేబు భారీ కావడం...
అందుకే అసలైన కిర్లోస్కర్ విడిభాగాలు... నిసలైనవిగా రూపొందించబడినవి,
నమ్మకమైనవి—కావాలని పట్టుపట్టండి. అవి మీకు సమీపంలో సులభంగా దొరుకుతాయి. మీ ఇంజన్ అష్టకాలం మూలపడిపోకుండా దానికి కొత్త ప్రాణం పోస్తాయి అవి.
గుర్తుంచుకోండి. అసలైన కిర్లోస్కర్ విడిభాగాలు ఎంత మంచివంటే వాటి వల్ల మీకెప్పుడూ లాభమే మరి.


Kirloskar

కోయల్ సేల్స్ అండ్ సర్వీస్
(కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లిమిటెడ్ వారి విభాగము)
చంద్రలోక్, 1వ ఫ్లోర్, 111, సరోజినీదేవి రోడ్.
సికింద్రాబాద్ 500003
హెడ్ ఆఫీస్: కోత్‌రుడ్, పూనె 411029
® Registered user-Kirloskar Oil Engines Ltd. Pune 411003



— డీలర్లు —

★ రోడే ఇండస్ట్రియల్ కార్పొరేషన్, మైయిన్‌రోడ్, కాకినాడ (తూర్పుగోదావరిజిల్లా) ★ కృష్ణా జెనరల్ అండ్ ఇంజనీరింగ్ ఏజెన్సీస్ దేవిచౌక్, టి. బి. రోడ్, రాజమండ్రి (తూర్పుగోదావరిజిల్లా) ★ సర్వారాయ ఏజెన్సీస్, జయశ్రీటాకీసరోడ్ ఎదురుగా రాజమండ్రి (తూర్పుగోదావరిజిల్లా) ★ సర్వారాయ ఏజెన్సీస్, నిడదవోలు (పశ్చిమగోదావరిజిల్లా) ★ శివా ఇంజనీరింగ్ కో., చీమూకోడ్ (గుంటూరు జిల్లా) ★ కుమ్మమహర్నాద్ ఇంజనీరింగ్ కో, బాబు రాజేంద్రప్రసాద్‌రోడ్, విజయవాడ (కృష్ణాజిల్లా) ★ మిత్రా ఏజెన్సీస్, బకింగ్‌హాంపేట, విజయవాడ (కృష్ణాజిల్లా) ★ జె. రామకృష్ణయ్య అండ్ సన్స్, క్రొత్తహాలి ఎదురుగా, నెల్లూరు. ★ చంద్రా జనరల్ స్టోర్స్, గిద్దలూరు (ప్రకాశం జిల్లా) ★ ఎం. రవికుమార్, మార్కాపూర్ (ప్రకాశం జిల్లా) ★ పార్థసారథి ఇంజనీరింగ్ ఏజెన్సీస్, 31-1-898, సంతపేట, ఒంగోలు (ప్రకాశం జిల్లా) ★ శంకర్ ఇంజనీరింగ్ ఎంటర్‌ప్రైజెస్, చౌకరోడ్, శ్రీకాకుళం ★ ఇ. కృష్ణారావ్ అండ్ బ్రదర్స్, సూర్యబాగ్, విశాఖపట్నం. ★ శ్రీ సూర్యా ఇంజనీరింగ్ కో, 8-1-102, పేటాడిని, విజయనగరం. ★ శ్రీ వెంకటేశ్వరా మిల్ స్టోర్స్, మెయిన్‌రోడ్, చోడవరం (విశాఖపట్నం జిల్లా).



ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్

అసలైన విడిభాగములకు

బాబు ఎలక్ట్రానిక్సు

ఫోన్: 1212

కాపువీధి - నెల్లూరు.

PHILIPS

రెమింగ్‌టన్
టైపురైటర్లకు

సాయినాథన్ అండ్ కంపెని

నెల్లూరు - ఫోన్ 78

ముందుగా రిజర్వేషన్ చేసుకున్న వారికి ప్రాధాన్యత యివ్వబడును.

శాసనసభ ఎన్నికలలో ఐదుగురు సినిమా ప్రముఖులు!

సాధారణంగా ప్రత్యక్ష రాజకీయాలకు సినిమావారు దూరంగానే ఉంటున్నారు. అడపాదడపా ప్రభుత్వ సభల్లో పాల్గొనడం తప్ప, సినిమా పరిశ్రమ రాజకీయాలతో ఎప్పుడూ తాదాత్మ్యం చెందలేదు. అయితే 1955 ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ తరఫున జి. వరలక్ష్మి, నాగభూషణం తదితరులు తీవ్రంగా ప్రచారం చేశారు; ఊరూరా సభలుపెట్టి, నాటకాలు ప్రదర్శించి ఆ అభ్యర్థుల ప్రచారం చేశారు. కాని ఆ పార్టీ ఘోరంగా ఓడిపోవడంతో వారి ప్రచారం ఫలితాలు చాలిచెప్పాయి.

ఆ తర్వాత సినిమావారు ఎన్నికల ప్రచారంలో కాని, రాజకీయాలలో కాని చేర తడం మానుకొన్నారు. అయితే 1967 లో జగ్గయ్య తెనాలి నియోజకవర్గం నుండి లోక్‌సభకు కాంగ్రెసు అభ్యర్థిగా నిల బడ్డారు. ఆయన సినిమాలలోకి రాక మును పటినుండి రాజకీయ వాసనలున్నవాడే. విద్యార్థి దశలోనే ఆయనకు సోషలిస్టు భావాలున్నాయి; సోషలిస్టు ఉద్యమంలో పని చేశారు. పైగా మేధావి. రాజకీయ సిద్ధాంతాలన్నిటి సమగ్రంగా అవగాహన చేసుకున్నవాడు. అందువల్ల ఆయన లోక్‌సభకు అభ్యర్థిగా నిర్ణయించబడ్డప్పుడు, అది కేవలం సినిమా గ్లామర్‌తో జరిగింది కాదని, సముచితంగా జరిగిన నిర్ణయమే అని పలువురు హర్షించారు.

ఐతే లోక్‌సభలో ఒక్కటర్మ సభ్యులుగా ఉన్న తర్వాత జగ్గయ్యగారెందువల్లనో రాజకీయాలకు దూరమయ్యారు. ఈ తరువాత ఆయన సినిమా జీవితానికే పరిమితమైనారు. రాజకీయాల్లో వున్నా ఆయన సినిమా జీవితం ఏమాత్రం కుంటుపడక పోవడం విశేషం. ఏమైనా జగ్గయ్యగారు తన శక్తిని రెండువైపులా పనుసరించుకొన్నారు.

ఇప్పుడు శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో ఆయన దుగ్గిరాలనుండి పోటీ

సినిమా

చేస్తున్నారు. జగ్గయ్యగారు బ్రహ్మానందరెడ్డి గారికి సన్నిహితుడు అవ్వడంవల్ల ఆయన కాంగ్రెసు అభ్యర్థిగానే పోటీచేస్తున్నారు. జగ్గయ్య అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని అప్పుడే వినవస్తుంది. ఆయనతో పోటీచేస్తున్నవారు గుంటూరు నాగిరెడ్డి (సి. పి. ఎం.) జి. వేదాంతరావు (ఇందిరా కాంగ్రెసు) వనపూటి కృష్ణమూర్తి (జనతా పార్టీ) —అందరూ ఆదరికే.

పోతే ఈసారి ఒక తమాషా కొవ్వూరు నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న అభ్యర్థులందరూ సినిమావారే! అక్కడ ముక్కోణపు పోటీలు గుతుంది. ఇందిరాకాంగ్రెసు తరఫున కోవ ప్రభాకరరావు, కాంగ్రెసు తరఫున మోదుకూరి జాన్సన్, జనతా పక్షంగా ముప్పవరపు వెంకయ్య చౌదరి పోటీ చేస్తున్నారు.

కోవ ప్రభాకరరావు మాజీ హీరో, మాజీ సినిమా, ముప్పయ్యేళ్ళనాటి మంగళసూత్రం, ద్రోహి వగైరాచిత్రాల్లోనటించిన ప్రముఖనటుడు. తర్వాత సినిమా జీవితం నుండి రిటైరై రాజకీయాల్లో చేరారు. పోయిన సారి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సారి ఆ ఏరియా కాంగ్రెసు అభ్యర్థి. మోదుకూరి జాన్సన్ సుప్రసిద్ధ సినిమా రచయిత. ఎన్నో చిత్రాలకు మాటలు, కొన్నిటికి పాటలు కూడా రాశారు. ఆ తేజపూరితంగా ఉపన్యసించి, వందిత పాములను చేసే సత్తా వున్న వక్త. పైగా లా డిగ్రీ పొందిన విద్యావంతుడు, యువకుడు. పోతే జనతా అభ్యర్థి ముప్పవరపు వెంకయ్య చౌదరి 'ఆరాధన' 'రామాలయం' చిత్రాలనిర్మాత.

ప్రముఖ రచయిత, దర్శకుడు త్రిపురనేని మహారథి పోరస్ నియోజక వర్గంనుండి జనతా అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. మహారథిగారు సోషలిస్టుభావాలు కలిగినవారు; లోహియా శిష్యుడు. జనతాపార్టీ పుట్టకనాటినుండి అందులో ఉన్నవాడు. జనరంజకంగాను, ఆవేశపూరితంగానూ ఉపన్యసిస్తారు. స్పష్టమైన భావాలు, అంతకంటే స్పష్టమైన భావప్రకటనా ఉన్నాయి.

ఈ కవనకంఠం పేరు 'మహారథి'; అసలు పేరు బాలగంగాధరరావు. ఈ అసలు పేరుతోనే ఎన్నికల్లో పోటీచేస్తున్నారు.

ఇక సినిమా గ్లామరున్న మరొకరు లేని వారకొకరు, స్వతహాగా అభ్యుదయ భావాలు కలిగిన మేధావులు, రచయితలు ఈ ఎన్నికల్లో పాల్గొనడం విశేషం. మరి 'నాగొడవ' కవి కాళోజీ నారాయణరావు సత్తుపల్లి నియోజక వర్గంనుండి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గారితోనే ఢీకొంటున్నారు కదా!

★

సత్యజిత్ రే భారతీయతత్వానికి మానవతాదృష్టికి ప్రతిబింబం

అశనిసంకేత్

ఉదాత్తత, మానవత, కళాత్మకత–ఇవి మేలుకలయికే సత్యజిత్ రే చిత్రాలు. 'టైమ్' పత్రిక ఒకసారి ఇట్లా రాసింది: Satyajit Ray's movies have all the shimmering unhurried feeling of a long, waning afternoon. సత్యజిత్ రే చిత్రం చూచి నప్పుడల్లా ఈ వర్ణన గుర్తుకొస్తుంది. ఆయన చిత్రాల్లోని నిండుతనం సముద్రగంభీరంగా కన్పట్టుతుంది; సున్నితమైన భావావేశం రేకెత్తిస్తుంది.

మృణాల్ సేన్ చిత్రం చూచిన తర్వాత ఒక ఆందోళన, అలజడి, ఆవేశం ఉవ్వెత్తుగా ఉబికివస్తాయి. శ్రీశ్రీ గేయం ఎటువంటి అనుభూతినైతే కల్గిస్తుందో, అంతకంటే ఎక్కువ భావావేశమే కల్గిస్తుంది మృణాల్ చిత్రం. సత్యజిత్ చిత్రాలు ఆవేశంకంటే ఆలోచనను, మానవతా దృష్టిని కల్గిస్తాయి. అందుకొక ఉదాహరణ 1973 నాటి 'అశని సంకేత్'– మొన్న 6 తేది నెల్లూరులో ఫొటోఫిల్మీయులు ప్రదర్శించారు.

1948 బెంగాల్ కరవు ఈ చిత్రానికి ఇతివృత్తం. కాటకం ప్రారంభమవుతున్న రోజులవి. ఆ ఊళ్ళో ఉపాధ్యాయుడుగా, వైద్యుడుగా, పురోహితుడుగా జీవనం గడుపుకొంటున్న గంగా చరణ్ గంగూలీ. అతని భార్య అనంగ క్రమంగా ఆ పరిస్థితులను గుర్తిస్తారు. ఒక్కపూట భోజనం అదరించేంత స్థితినుండి, తమతో పాటుగా వచ్చిన దుర్భిక్షం బిగుసుకొన్నది. చెరువు పరిస్థితి మరీహీనం. కడుపునిండని ఆకలి బాధల్లో బియ్యం దొరుకుతాయి. అవస్థితుల్లో గ్రామస్థులు ఏవో గడ్డలు తిని బ్రతుకుతుంటారు. అనంగను ఒక దుర్మార్గుడు బలాత్కరించబోతాడు. ఆమె మానసికంగాను, శారీరకంగానూ కృంగిపోతుంది. చుట్కీ అనే శూద్రవనిత అరలిక శీలాన్ని అమ్ముకొంటుంది. దాంతో అనంగ మనస్సు చెదిరిపోతుంది. బియ్యం ధర నానాటికీ పెరిగిపోతుంది. గంగాచరణ్ కాలినడకన పట్నాలకుప్పైళ్ళ

'గోపి'

వెళ్తాడు – బియ్యంకోసం. అక్కడ షావుకారు బియ్యంలేవని అబద్ధం చెప్పి 'బ్రాహ్మడివి గనుక దోంచేసి వెళ్ళ'మంటాడు. ఆ షావుకారు ఇల్లి గంగాచరణ్ణుచూసి బాలివడి, కడుపునిండా భోజనంతోపాటు సంచి నిండా బియ్యం కూడా ఇప్పించవుతుంది. అక్కడ గర్భవతి అయిన అనంగ ఆకలితో వగసకలద్దుతుంది. గంగాచరణ్ బియ్యం తెస్తాడు. ఇద్దరూ సంతోషిస్తారు. ఇంతలో ఆటుమాదేనికి, ఒకనాటి ఆకలివదిమందిని వెంటబెట్టుకొని వస్తున్నారు. 'మొత్తం పద కొండుమంది' అంటుంది అనంగ–తనకు పుట్టబోయే బిడ్డను కలుపుకొని.

ఆ ఒక్కమాటలో మానవత్వాన్నంతటినీ చూపి దాడు సత్యజిత్ రే. అతిధులుగా వస్తున్న పదిమంది వేలమంది అవుతారు; కరకరాక ఆగ్గవమవుతుంది.

కరువుకు సాధారణంగా ఎండినచేలు, పశుకళేబరాలు, రాలిపోయిన చెట్లు వగైరా లతో ప్రతిఫలింపచేస్తారు. కాని ఇందులో అవేవీ కనబడవు. పైగా నీళ్ళు ప్రవహిస్తున్న శ్యామలపుకాలం. అది యుద్ధం వల్ల, మానవుడిచేత కృత్రిమంగా కల్పించబడ్డ కరువు. కాబట్టే దుర్భిక్షం ఎక్కడా కనబడదు కానీ మనుషులు మాత్రం ఆకలికి మాడిపోతుంటారు.

ఆ పల్లె వాసుల అమాయకత్వం అజ్ఞానం మూఢత్వం, వాటిని గంగాచరణ్ సహజంగా ఎక్స్‌ప్లాయిట్ చెయ్యడం– ఇన్నీ ఏ వ్యాఖ్యానమూ లేకుండా చెప్పడంతో, మనకు బాగా సన్నిహితమైన సమాజాన్ని చూస్తున్న అనుభూతి కల్గుతుంది. అది 'ఎక్స్‌ప్లాయిటేషన్'నికూడా అనిపించదు మనకు. భారతీయ తత్వంలో జీర్ణించుకపోయిన సహజీవన విధానమేదో సజీవంగా సహజంగా కనపడుతున్నట్లనిపిస్తుంది. 'పథేర్‌పాంచాలి' నుండి సత్యజిత్ రేలో వ్యక్తమయ్యే భారతీయత ఇందులో కన్పిస్తుంది. 'A Portrait of a Director-Satyajit Roy' అనే పుస్తకంలో మేరీ సెటన్ ఇట్లా అంటుంది: Indianness was fused in him with an acute awareness of where traditionalism imposed limitations and attitudes.

అనంగకు జీవితందాలా సుందరంగా కనబడ్తుంది. తనపుట్టింట్లో దొరకనిసుఖాలు అక్కడ కావల్సినన్ని దొరుకుతున్నాయి. తనరాకవల్ల ఆ ఊరికొక కొత్తశోభ వచ్చిందనే అభిప్రాయం స్నేహితురాళ్ళతో వుంది. సుగుణుడు, సమర్థుడూ అయిన భర్త ఉన్నాడు. అంతటి సంతోషంతో

–తరువాయి 12వ పేజీలో

కొండేపి పంచాయతి సమితి

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 721/77 తేది 9-2-78

ఈ క్రింది వివరించిన పనులు చేయుటకుగాను, రిజిష్టరు కంట్రాక్టరు యొద్దనుండి తే 28-2-78ది సాయంత్రము 4-00 గంటలలోపు చేరునట్లు ఈ దిగువ సంతకముదారునికేగాని వారి అనుమతి పొందిన వారికేగాని సీలువేసిన టెండర్లు కోరికొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము గం. 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు వాటి ఖరీదు సమితి కార్యాలయములో రొఖం చెల్లించిగాని, కందుకూరు సబ్‌ట్రెజరీలో కొండేపి పంచాయతి సమితి సాధారణ నిధులకు చెల్లించిగాని తే 27-2-78ది సాయంత్రము 4 గంటలకు లోపుగా పొందవచ్చును. ఇతర వివరములు పై యుగారు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

పని వివరము	ఎస్టిమేటు మొత్తము	టెండరు డిపాజిట్టు	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
	రు	రు	రు	
1. వడ్డిగోలు గ్రామ హరిజన వాడలో గ్రావెలు రోడ్డు నిర్మాణము	5000	250	10	25-3-78
2. పోకూరు గ్రామ హరిజన వాడలో గ్రావెలు రోడ్డు నిర్మాణము	5000	250	10	25-3-78
3. మేకపాడు గ్రామ మజరా బయనపాలెం హరిజన వాడల్లో గ్రావెలు రోడ్డు నిర్మాణ	3000	150	10	25-3-78
4. వెన్నూరు గ్రామ హరిజన వాడలో గ్రావెలు రోడ్డు నిర్మాణము	5000	250	10	25-3-78
5. పెట్లూరు గ్రామ హరిజనవాడలో రోడ్డు నిర్మాణం	3000	150	10	25-3.78
6. చెంచుకూరు గ్రామ హరిజన వాడలో రోడ్డు నిర్మాణము	3000	150	10	25-3-78
7. సుంకురెడ్డిపాలెము హరిజన వాడలో రోడ్డు నిర్మాణము	3000	150	10	25-3-78
8. కామిరెడ్డిపాలెం గ్రామ హరిజనవాడను కలుపు రోడ్డు నిర్మాణము	8000	400	10	25-3-78
9. చుండి గ్రామ మజరా కాకర్లపాలెం హరిజన వాడలో రోడ్డు నిర్మాణము	3000	150	10	15-3-78
10. పోలినేనిచెర్వు గ్రామ మజరా గరుడపాలెం హరిజనవాడలో రోడ్డునిర్మాణం	3000	150	10	25-3-75
11. శిగమనేని పల్లి గ్రామ హరిజనవాడకు కలుపు రోడ్డు నిర్మాణం	5000	250	10	25-3-78
12. ఓగూరు హరిజన కాలనీలో రోడ్డు నిర్మాణము	5000	250	10	25-3-78
13. కామేపల్లి గ్రామములోని బోయపాలెములో రోడ్డు నిర్మాణము	3000	150	10	25-3-78
14. జనార్థనపురం గ్రామములోని యానాది కాలనీలో రోడ్డు నిర్మాణము	3000	150	10	25-3-78
15. కొండేపి పంచాయతీసమితి కార్యాలయభవన మరమత్తులు	5000	250	10	25-3-78
16. కొండేపి పంచాయతీసమితి కార్యాలయ భవన విద్యుద్దీకరణము	6000	300	10	25-3-78
17 కాకివరం గ్రామ చెరువు మరమ్మత్తులు చేయుట	6000	300	10	25-3-78
18. కాకివరం హరిజనకాలనీలో రోడ్డు నిర్మాణము	10000	500	10	25-3-78

యం. వెంకటేశ్వర్లు

మండల వికాసాధికారి – కొండపి.

మావద్ద

EXIDE

BATTERIES

ఫోర్డింగు చేర్పు. ఈజీ చేర్పు.
పైపు బాట్స్. ప్లాస్టిక్ నవారా
హోల్ సేలుగా లభించును.

గుప్తా ఏజన్సీస్

ట్రంకురోడ్డు - నెల్లూరు
సూరి డ్రస్సెస్ ఎదురుగా

ఈ నెం 10 వ తేదిన జరిగిన మొదటి స్కీములో డి. లలిత, C/O. డి. చంద్ర శేఖరయ్య, బుచ్చిరెడ్డిపాళెం. నెం 54 గెలుపొందినారు.

రెండవ స్కీము : రూ 20 లు చొప్పున 20 నెలలు. త్వరపడండి!

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

ఫోన్ : 138

ట్రంకురోడ్డు - నెల్లూరు

తే 14-2-1978 దిన జరిగిన బెనిఫిట్ స్కీములో గెలుపొందినవారు

స్కీము నెం 16, డ్రా నెం 9, గెలుపొందినవారి నెం 87, ఎం. పద్మావతమ్మ గారు. W/O రఘురామ్ గారు, అద్దె వీధి, తెప్పోత్సవ - నెల్లూరు

స్కీము నెం 17, డ్రా నెం 6, గెలుపొందినవారి నెం 60, కోడపాటి పద్మజ గారు, D/O సత్యనారాయణ గారు ఎలక్ట్రీషియన్, మిఠాయిపాళెం, నెల్లూరు.

స్కీము నెం 18, డ్రా నెం 3, గెలుపొందినవారి నెం 117, బి. ప్రసూనమ్మగారు అర్దంరేవు సంగం - నెల్లూరు.

స్కీము నెం 19, డ్రా నెం 2, గెలుపొందినవారి నెం 112, బి. గిరిధర్ గారు, 16/192, తిప్పరాజువారివీధి, నెల్లూరు.

20 వ గ్రూపు ప్రారంభించినాము మెంబర్లుగా చేరండి.

రాష్ట్ర విద్యుత్ సంస్థ

విజ్ఞప్తి

రాష్ట్రములో అక్కడక్కడ జరిగిన కొన్ని సంఘటనలను పురస్కరించుకొని నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోని వివిధ పార్టీల అభ్యర్థులకు, కార్యకర్తలకు యీ క్రింది విజ్ఞప్తి చేయడమైనది.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారములో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు తమ పార్టీ జెండాలను బ్యానర్లను తదితర ఎన్నికల ప్రకటనలను విద్యుత్ సంస్థకు చెందిన విద్యుత్ స్తంభములకు మరియు విద్యుత్ పరికరములకు ప్రేలాడ గట్టుచున్నారు. అట్లు ప్రేలాడగట్టుట విద్యుత్ సంస్థ నిబంధనలకు విరుద్ధ మగుటయేగాక ప్రాణహానికూడ. కావున నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోని వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులకు కార్యకర్తలకు ఇందుమూలముగా తెలియ చేయుట మేమనగా, విద్యుత్ సంస్థకు చెందిన పరికరములకుగాని లేక స్తంభములకుగాని పార్టీ జెండాలను బ్యానర్లను తదితర ప్రకటనలుగాని ప్రేలాడగట్టరాదు. దీనిని ఉల్లంఘించుటవల్ల జరుగు ప్రమాదములకు విద్యుత్ సంస్థ ఎట్టి బాధ్యత వహించదు.

వి. ఎ. రెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్ సర్కిల్, నెల్లూరు.

తెనాలి ప్రిన్సిపల్ సబ్‌కోర్టులో

ఓ. యస్. 26/68 ఇ. ఏ. 70/76

వేణుగోపాలస్వామి దేవస్థానం పెదపూడి తరపున మేనేజింగ్ ట్రస్టీ హెచ్. ఎం. బి. వై. కృష్ణమూర్తి —డి. హెచ్. ఆర్.

వి. సుబ్బారావు వగైరా —జె డి. లు

డి. హెచ్. ఆర్. తరపు దాఖలుచేసిన పిటీషను.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారు 27-2-78 తేది ఉదయం 11 గంటలనుండి పాటలు పెట్టెదరు. పాడదలచినవారు పాడుకొనవచ్చును.

—షెడ్యూలు—

గుంటూరు డి. తెనాలి సబ్ డి. పెదపూడి గ్రామం కాలాకు 2వ ప్రతివాది దేవభక్తుని రామకరావుకు హస్తగతములు గల డోర్ నెం 327 య 12-12 ట్లులో య 6-06 ట్లు మాగాణిభూమిమాత్రం.

అమినా వ్యాల్యు: రు. 60,000 లు

డి హెచ్. ఆర్. వ్యాల్యు: రు. 12,000 లు.

—ఎల్. వి. పి. ఆర్. బిశ్వేశ్వరశర్మ అడ్వకేటు.

ఆల్విన్ రెఫ్రిజిరేటర్లు

—గొప్ప తగ్గింపు ధరలతో—

బాబు ఎలక్ట్రానిక్స్

ఫోన్ : 1212

కాపువీధి - నెల్లూరు

శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానము

మూలపేట :: నెల్లూరు

—నివేశన స్థలాల యాలం—

(1)

హైదరాబాద్ యెండోమెంట్సు డిపార్టుమెంటు కమీషనర్ గారి ఆర్డరు నెం. సి. 5/42068/70 తే 31-8-71 తేది ప్రకారం నెల్లూరు, మూలపేట, శ్రీ వేణుగోపాలస్వామివారి కాలాకు నెల్లూరు బిట్ - II పందాయతి ఏ. సి. నగరుకు దక్షిణముకట్టు ఆనుకొనియుండు ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన మాగాణిభూమిని య 11-15 సెంట్లు ప్లాటు వేసియున్న మేరకు 20-3-78, 21-3-78, 22-3-78 ఉదయం 9-00 గంటలనుండి గుంటూరు ఎండోమెంట్సు డిప్యూటీ కమీషనరుగారి సమక్షములో సదరు ప్లాటువుండు ప్రదేశములో యాలం వేయబడును. సదరు ప్లాట్లు ట్రంకురోడ్డు, కాలేజి, స్టోన్‌హౌస్‌పేటకు దగ్గరయున్నవి. సదరు ప్లాట్లు 30 40, 50, 60, 70 అంకణములనుండి 90 అంకణములవరకు విస్తీర్ణము కలిగియుండును. ఇందులో మిగిలియున్న 9, 10, 12, 23, 44, 54, 55, 56, 63, 64, 65, 66, 71, 72, 73, 75, 76, 77, 79, 86 నుండి 110 వరకు ప్లాట్లు వేలం వేయబడును.

షెడ్యూలు

గ్రామం, పేట, తాలూకా, జిల్లా	సర్వే నెం	విస్తీర్ణం	భూమితరహా
శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం,	581	5-88	మాగాణి
మూలపేట, నెల్లూరుటౌన్, తా॥	582	5-57	,,

కుల్లు- య 11-15 ట్లు

(2)

హైదరాబాద్ ఎండోమెంట్సు డిపార్టుమెంటు కమీషనరుగారి ఆర్డరు నెం సి 5/74241/69 తే 3-9-70 ది ప్రకారం నెల్లూరు మూలపేట శ్రీ వేణుగోపాలస్వామివారి కాలాకు నెల్లూరు టౌనులో గ్రొత్తకాలువ దగ్గరయుండు ఎద్దులరేవు బ్రిడ్జి దగ్గర అనుకొని దక్షిణముగ యుండు యీ క్రింది షెడ్యూలులో తెలిపినట్టి మాగాణిభూమి య 7 8 సెంట్లు ప్లాట్లు చేసియున్న మేరకు 20-3-78 21-3-78, 22-3-78 ఉదయం 9-00 గంటల నుండి గుంటూరు ఎండోమెంట్సు డిప్యూటి కమీషనరుగారి సమక్షములో 1-వ నెంబరు నివేశనస్థలాల యేలంబడుగు ప్రదేశముదగ్గరే యాలం వేయబడును. సదరు ప్లాట్లు ట్రంకురోడ్డు, కాలేజి, స్టోన్‌హౌస్‌పేటలకు దగ్గరయున్నవి. సదరు ప్లాట్లు 30, 40, 50, 60, 70, 90 అంకణములనుండి 120 అంకణములవరకు విస్తీర్ణం కలిగియుండును. ఇందులో మిగిలియున్న 10, 20, 31, 32, 45, 58 ప్లాట్లు వేలం వేయబడును.

షెడ్యూలు

గ్రామం పేరు, తాలూకా, జిల్లా	సర్వే నెం	విస్తీర్ణం	భూమితరహా
శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం	592	3-10	మాగాణిభూమి
మూలపేట, నెల్లూరుటౌన్ తా॥	594	4-08	,,

కుల్లు- య 7-18 సెంట్లు

పై రెండు ఏలములకు షరతులు

1) ప్రతి ప్లాటుయొక్క విస్తీర్ణము 30, 40, 50, 60, 70, 90 అంకణములనుండి 120 అంకణములవరకు కలిగి ఒక్కొక్క ప్లాటుక్రింద యాలం వేయబడును అంకణమనగా 72 చ. అడుగుల విస్తీర్ణము. యాలం వేయు అధికారికి ఎక్కువపాట సరియైనదికాదని తోచినయెడల అట్టి పాటను అంగీకరించక పోవుటకు అధికారమున్నది.

2) పాట పెట్టదలచుకొన్నవారు యాలం అధికారివద్ద ప్రతిప్లాటుకి రూ 2000 రెండువేల రూపాయలు డిపాజిటుచేసి పాటలో పాల్గొనవలయును.

3) హెచ్చుపాటదారుని డిపాజిట్టుతప్ప మిగిలిన పాటదార్లు (Unsuccessful bidders) యొక్క డిపాజిట్టు పాట అయిపోయిన తక్షణమే తిరిగి యివ్వివేయబడును.

4) హెచ్చుపాటదారు పాడిన మొత్తంలో 4వ వంతు తక్షణమేచెల్లించి రశీదు పొందవలెను. అనగా డిపాజిట్టుతో నాలుగవవంతు కట్టవలెను. మిగతా 3/4 వ వంతును ఈ క్రింద పేర్కొనబడినట్లు కమీషనరుగారి ఆమోదమువచ్చినదని తెలియచేసిన వారమురోజులలోగా దేవస్థానము ఆఫీసులో కట్టి రశీదు పొందవలెను.

5) అట్లు పాట తెగినతోడనే హెచ్చుపాటదారు పైన పేర్కొన్న ప్రకారం 1/4 వ వంతు కట్టనియెడల అతని పాటకాలములో కట్టిన డిపాజిట్టు రూ 2000 దేవస్థానమునకు forfeit చేయబడును. తిరిగి పాటపెట్టి ఆపాటలో నష్టము వచ్చినయెడల సదరునష్టమును మొదటి హెచ్చుపాటదారుని వద్దనుండి వసూలుచేయబడును.

6) కమీషనర్‌గారి పాట ఖాయముచేసినట్టి ఉత్తర్వును పాటదారులకు తెలియజేసిన వారముదినాలలోగా పూర్తిమొత్తమునుకట్టి తన స్వంత ఖర్చుతో రిజిష్టరు చేసుకొననియెడల పాటకోడున కట్టిన 1/4 వంతు పైకమును దేవస్థానమునకు forfeit చేసి తిరిగి సదరు ప్లాటును పాటపెట్టబడును. సదరు పాటలో దేవస్థానమునకు నష్టమువచ్చినయెడల యావత్తు నష్టమును మొదటి పాటదారు నుండి వసూలుచేయబడును.

7) ప్లాటుయొక్క వివరములు పాట పాడదలచుకొన్నవారు దేవస్థానము ఆఫీసులో ప్లాట్లు వేసినటువంటి (Layout plan) ను చూచుకొని సదరు ప్లాట్లు నెంబరుప్రకారం పాడుకొనవలయును.

8) ఏకారణముచేతనైననుకాని, ఏవిధమైనకారణమును చెప్పకుండనే పాట నిలుపుదలచేయుటకుగాని, వాయిదావేయుటకుగాని లేక హెచ్చుపాటదారుని యొక్క పాటకాక ఇతరపాటను ఆమోదించుటకు సర్వహక్కులు దేవస్థానము ట్రస్టుబోర్డువారికి గలవు. (Without assigning anyreason)

9) పాటను హైదరాబాదు ఎండోమెంట్సు కమీషనరుగారి ఆమోదమునకు లోబడి ఖాయముచేయబడును.

10) పై షరతు నెం 9 లో పేర్కొన్న ప్రకారము ఏ కారణము చేతనైనను పై పాటను కమీషనరుగారు ఆమోదించనియెడల హెచ్చుపాటదారు పాటకోడున కట్టిన మొత్తమును వడ్డీలేకుండా వాపసు యివ్వబడును.

11) పాట పెట్టదలచినవారు పాటకు ముందుగా (Solvency Certificate) దాఖలుచేసి పాట పాడవలెను.

12) ఇంకా తక్కిన షరతులు పాటకాలములో తెలుసుకొనవచ్చును.

ఇట్లు దేవస్థాన పాలకవర్గం—

శ్రీ ఆనం వెంకటరెడ్డి
మేనేజింగ్ ట్రస్టీ

శ్రీ మట్టిగ దశరథరామిరెడ్డి

శ్రీ ఆనం చంద్రశేఖరరెడ్డి

శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి

శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం
మూలపేట - నెల్లూరు.

పార్టీలపరిస్థితి (2వ పేజీకొరవ)

జిల్లాలో బ్రహ్మానందరెడ్డిగారి ఏ సభా పాతం జరగలేదు. ఆ విధంగా ముఖ్యమంత్రిగా వెంగళరావుగారు చేసింది కాని, ఎమర్జెన్సీ వ్యతిరేక ప్రచారంగాని బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసుకు ఎన్నికల్లో వుపయోగపడడంలేదు. పైగా, బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ జనతాతో లాలూచీ పడుతున్నదనే ఆరోపణ నిజమనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతున్నది. నంద్యాల లోక్‌సభకుగాని, ఆ స్థానంలోని శాసనసభ నియోజక వర్గాలలోగాని బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ తన అభ్యర్థులను పెట్టకపోవడ ఈ ఆరోపణ నిజమని నమ్మడానికి ఆస్కారం కల్గిస్తున్నది. ఈ పరిస్థితుల్లో బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసుకు మిగిలింది అభ్యర్థుల వ్యక్తిగతబలమే. బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసుఅభ్యర్థులు పెక్కుచోట్ల ధనశక్తి, స్థానికంగా పేరు ప్రతిష్ఠలు కలవారని అంటున్నారు. ఆ కాంగ్రెసుకు కల్పిస్థానాలు వారి ఎన్నికపై ఆధారపడి వుంటుంది. సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచే పెద్దపార్టీ అలా వీరివల్ల చేకూరే అవకాశముందా? ముమ్మాటికి లేదనే మా అభిప్రాయం.

నెల్లూరు జిల్లా విషయం పరిశీలిస్తే, మా అభిప్రాయం నిర్హేతుకంకాదని రుజువవుతుంది. పదకొండింటిలో పదిస్థానాలకు రెడ్డికాంగ్రెస్ అభ్యర్థులను నిలిపింది. అందులో ఆర్గురు స్థానిక ప్రముఖులు; ఇద్దరు ఎం.ఎల్.ఎ.లు, ఒక ఎం.ఎల్.సి., మన్గురు మాజీసమితి అధ్యక్షులు. అందులోను సర్వేపల్లి, వెంకటగిరి అభ్యర్థులు స్థానబలం, ధనబలం కలిగినవారు. కాని ఈ పదిమందిలో ఖచ్చితంగా గెలువగలరని ఈనాడు చెప్పగలిగిన అభ్యర్థి ఒక్కరైనా వున్నారా? అందువల్ల తమపార్టీకి మెజారిటీ వస్తుందని వెంగళరావుగాని, బ్రహ్మానందరెడ్డిగారు చెప్తే, అది ఎన్నికల ప్రచారపు బూకరింపుక్రింద జమకట్టవలసిందేకాని, నిజమని నమ్మలేము.

ఇందిరాకాంగ్రెసుకు వున్న ఏకైక అనుకూలత హరిజన గిరిజనాది పేదవర్గాలపై ఇందిరమ్మకున్న సమ్మోహనశక్తి మాత్రమే. ఇందిరాగాంధీ అధికారంలో లేదు; ఎమర్జెన్సీ అత్యాచారాలపేరుతో, విచారణలతో ఆమె అప్రతిష్ఠపాలైంది; దేశంలోని రాజకీయపార్టీలన్నీ, మినహాయింపులేకుండా, ఆమెమీద, ఆమె పార్టీమీద యుద్ధం ప్రకటించాయి; ఆమెను రాజకీయరంగంనుండి శాశ్వతంగా తరిమివేయాలనే ఏకైక లక్ష్యంతో అవి పోరాడుతున్నాయి. అప్పటికప్పుడు కొత్తపార్టీ పెట్టుకోవలసిరావడం, నమ్మినవాళ్ళు ఒక్కుమ్మడిగా మోసం చేయడం, కొత్త ఎన్నికల చిహ్నాన్ని ఎన్నుకోవలసిరావడం, అది చివరివరకు నిర్ణయం కాకపోవడం, అభ్యర్థులను వెతుక్కోవలసిన అవసరం కలగడం, వారు కొత్తవారు కావడం, అభ్యర్థులకు డబ్బిచ్చి సహాయంచేసేశక్తి పార్టీకి లేకపోవడం, ఎన్నికలు జరుగుతున్న అన్ని రాష్ట్రాల్లో పార్టీ ప్రచారబాధ్యత ఆమె ఒక్కదానిమీద పడడం.... అన్ని ప్రతికూలతలు, అననుకూలతలతో ఇందిరా కాంగ్రెస్ ఎన్నికల రంగంలో దిగింది.

విచిత్రము, విశేషము- అన్నిపార్టీలు, అన్ని ప్రతికూలతలు ఏకమైనా, మన రాష్ట్రం వరకైనా, ఇందిరాగాంధీ వ్యక్తిత్వంతో దీటుకాకపోవడం నిజంగా విచిత్రమే. ఒక్క స్త్రీ అన్నిపార్టీలను, అన్ని ప్రతికూలతలను ఢీకొని నిలవగలగడం ప్రపంచంలోనే అపూర్వమైన అసాధారణమైన సన్నివేశంగా పేర్కొనవచ్చునేమో!

మత్తునందు దర్జినా, కొంతసేపటికి తెలివిలోకివస్తారు. కాని ఇందిరమ్మ అనే మత్తునందు పేదవారిని శాశ్వతంగా సమ్మోహితులను చేసి కొన్నదా అనిపిస్తుంది. వారిదృష్టిలో ఆమె అమ్మ, దేవత. ఏమి సహాయంజరిగినా, ఎవరివల్ల జరిగినా ఆమెనేగా చేసినట్లు వారి మూఢవిశ్వాసం. వారికి ఎమర్జెన్సీ తెలియదు, అత్యాచారాలు తెలియదు, అక్రమాలు తెలియదు; వారికి తెలిసిందల్లా తమకు ఇండ్లస్థలాలివ్వడం, ఇల్లువదిలిపోతే డబ్బివ్వడం, సాగుకు పొలమివ్వడం, దానికి ధనసహాయంచేయడం... ఇదే వారికి తెలిసింది. ఇందిరాగాంధీని ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారంటే వారు నమ్మరు; పెద్దవాళ్లందరూచేరి కుట్రపన్ని ఆమెను పడగొట్టారని వారికోపం; ఆ క్రోధం వారిలో ఈనాడూ కొత్తదిగానే వుంది. ఇందిరమ్మ ఒక్కతే తమకు ముక్తిప్రసాదించగలదని, ముక్తిని కల్గించగలదని వారి విశ్వాసం. ఆమె ఒక్కతే తమ శ్రేయోభిలాషిఅని, తక్కిన వారంతా తమ శత్రువులని వారి దృఢనమ్మకం. అందువల్లనే ఆ సన్నజనమంతా ఆమెతోటే వున్నారు, ఆమె ఎక్కడదాకమంటే అక్కడ దూకేట్టు వున్నారు. వారు ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులను చూడడంలేదు, ఇందిరమ్మనే చూస్తున్నారు. అభ్యర్థి ఎవరైతే మాకేమి, ఇందిరమ్మకే మాఓటు అంటున్నారు. ఎన్నికైన తర్వాత పార్టీ మార్చి ఇందిరమ్మకు ద్రోహం చేయవుగదా అని అభ్యర్థిని నిలదీసి అడుగుతున్నారు, మారనని ప్రమాణం చేయించుకుంటున్నారు. 1937 లో కాంగ్రెస్ పూరికపుల్లనుపెట్టినా గెలుస్తుందనేమాటవుండేది. ఇప్పుడు కొన్నివర్గాల ప్రజలలో ఇందిరమ్మ ప్రభావం ఆ విధంగావుంది.

ఇందిరమ్మ భూతమనో, స్వార్థపరురాలనో, నియంతనో, బూటకపు సోషలిస్టనో, వ్యక్తి ఆరాధననో - మనం ఏమనుకున్నా ఏవిధంగా ప్రచారంచేసినా కంఠశోషే. ఆమెమీద సన్నజనానికున్న అచంచల విశ్వాసాన్ని, మూఢభక్తిని మనం కుంటుపరచలేమనే అనిపిస్తుంది. ఆ ప్రజలమధ్యకు పోతేగాని ఈ విషయాలు తెలియవు. బయటవున్నవారికి ఇవి కట్టుకథలుగా, కల్పితగాథలుగా, అతిశయోక్తులుగానే తోస్తాయి. ఈనాడు ఇందిరమ్మది చండమారుతంకాదు, పిచ్చిప్రవాహంకాదు, పెనుఉప్పెన.

ఈనాడున్న మూడుపార్టీల పరిస్థితిఇది. దీన్నిబట్టి అత్యధికసీట్లను పొందగలిగేది ఇందిరాకాంగ్రెసేనని వూహించడం వాస్తవదూరంకాబోదు రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వంకూడా వుండబోదు; బ్రహ్మానంద రెడ్డికాంగ్రెసు సభ్యులే కొందరు జయిరాగా, ఇందిరాకాంగ్రెసే స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పరచడానికే ఎక్కువ అవకాశం కన్పిస్తుంది. చూడాలి! *

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, పొగతోట ప్రాంతం 505 కస్తూరిదేవి నగరులో మిద్దెఇల్లు-సుమారు 31 అంకణములలో 2296 చదరపు అడుగుల కట్టుబడి.

వివరములకు.

వి. శివప్రసాదరావు

c/o యం. జయరాంరావు 'ద్వారక'

కస్తూరిదేవి నగరు-పొగతోట, నెల్లూరు.

ఐస్‌ఫ్యాక్టరీ అమ్మబడును

నెల్లూరు స్టోనుహౌస్‌పేట, చెర్లోపాటి రోడ్డులోని నెల్లూరు ఐస్ ఫ్యాక్టరీ కట్టడములు, మెషినరీ, ఖాళీస్థలం విడివిడిగాగాని మొత్తంగాగాని అమ్మబడును వివరములకు దిగువ కన్నింగ్ కలియవలెను ప్రస్సని.

ఎన్. వి. రాజగోపాలన్

(ప్రొప్రయిటర్, నెల్లూరు ఐస్ ఫ్యాక్టరీ)

8/91, రంగనాయకులపేట - నెల్లూరు)

ఇండ్ల విక్రయం

కావలి టౌను, క్రిష్టియన్‌పేటలో గల నెం 10-24-4 గల రెండు తస్తుల మేడ మరియు రామమూర్తిపేటలోగల 11-22-3 నెం.బరుగల డాబా విక్రయించబడును.

— వివరములకు —

ఓనర్లు

10-24-4-ఎ క్రిష్టియన్‌పేట 2వ లైను

కావలి

కందుకూరు డి. మునసబు కోర్టులో

ఇ. పి 78/1976 ఓ. యస్ 83/1976

గుర్రం శేషగిరిరావు — వాది

పొత్తూరి రంగమ్మ వగైరా - ప్రతివాదులు

— యాలం ప్రకటన —

యీ నెంబరు డిక్రి బాకీ, ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు గాను యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టువారి ఎదుట 6-3-1978 తేదీన పగలు 11 గంటల నుంచి బహిరంగముగా యాలం వేయబడును. కాన కొనదలచినవారు వచ్చి పాటపెట్టి యాలములో పాల్గొనవచ్చును.

— షెడ్యూలు —

కందుకూరు రిజిస్ట్రేషను సబు-డిస్ట్రిక్టు యిలాకా, కందుకూరు తాలూకా, మాచవరం గ్రామపంచాయతీ బోర్డులో చేరిన మాచవరం గ్రామములో డోరు నెంబరు 8-56-బి కలిగి, పంచాయతీ అసెస్మెంటు నెంబరు 207 కలిగి, సంవత్సరపు యింటిపన్ను రు 1-37 పైసలు గల లేట్ పొత్తూరు వెంకటసుబ్బయ్య తాలూకు ప్రతివాదుల స్వాధీనంలోని పూరి యిండ్లు కట్టిన స్థలమునకు హద్దులు:- [తూ] వీరం కొండయ్య యింటికి పోవుదారి [ద] మాచవరం అంకాళమ్మ స్థలం [ప] రాజవీధి. [ఉ] రాజవీధి కొంతవరకు

సీర్ఫబావి స్థలం కొంతవరకు, యీ నాలుగు హద్దులలోని రెండు దూలములు గల మూడు గదుల పూరి యిల్లు ఒకటిన్ని రెండు పేరిశన్న మూడు గదుల పూరి యిల్లు ఒకటిన్ని; యీ రెండు పూరి యిండ్లకు సంబంధించిన తలుపులు, ద్వారబంధములు, కిటికీలు గోడలున్నూ; యీ స్థలములోని వేపచెట్టు ఒకటిన్ని, మంచి నీర్ఫబావి ఒకటిన్ని-కల్లు 80 గజములు, లేక 535 చదరపు మీటర్ల గ్రామ నత్తయిండ్ల స్థలం.

షరా యీ ఆస్తిని లేట్ పొత్తూరు వెంకటసుబ్బయ్య 4-12-1954 తేదీన, కందుకూరు గ్రామ కాపురస్థులు 1) కొత్తూరి కోటయ్య (2) కొత్తూరి నరసింహం గారలకు రు 400/లు (నాలుగు వందలు) అసలు మొత్తమునకు 12% పి. ఎ. వడ్డీకోటి చూపుడు అడమానం వుంది అడమాన పత్రమును రిజిస్టరు చేసియిచ్చివున్నాడు ఈ అడమానం పత్రం బాకీలోనికి లేట్ పొత్తూరు వెంకటసుబ్బయ్య తే 5-10-1965 దీన యిరవై రూపాయలు చెల్లుయిచ్చి చెల్లును యీ అడమానం పత్రంమీద ఎక్విట్ చేసియిచ్చి వున్నాడు. ఈ అడమానం బాకీకి లోబడి యీ ఆస్తి-

వాది క్రయం : రూ 100.

అమీనా క్రయం : రూ 650.

—వి. తిరుపతినాయుడు.

డి. హె. అడ్వకేటు

సోంపేట డి. ము. కోర్టులో

ఓ. ఎస్. 24/77

గేదెల రామస్వామి —వాది.

కొర్నాల గున్నమ్మ వగైరా —ప్రతివాదులు.

గుజ్జు లక్ష్మినారాయణ S/o కాలాజీ

పైనెంబరు దావాలో వాదికి మీరు బాకీపడ్డ 1384 1385, 1386 ఫసలీల రాజభాగం ధాన్యంల వ్యాల్యూ రు 1260 లు రాబట్టే నిమిత్తము మీపైని యీ కోర్టులో దావా తెచ్చియున్నందున అందువిషయమై మీకు యేమయిన ఆక్షేపణలున్నయెడల తే 28-2-78 దీన ఉదయం 11 గంటలకు యీ కోర్టువారియెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను, లేనియెడల నీకు ఎక్సపార్టిచేసి నీ పరోక్షమందు విమర్శించి తీర్మానించడమగునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

బి. మోహనరావు - అడ్వకేటు

అన్నిరకముల

రబ్బరు స్టాంపులకు



అరుణా

రబ్బరు స్టాంపు వర్క్స్

రాయాజీవీధి నెల్లూరు-1

అన్నిరకముల అచ్చుపనులకు

అరుణా ప్రింటర్స్

తిప్పరాజువారివీధి - నెల్లూరు

ఇస్కపల్లి గ్రామపంచాయతి కార్యాలయము

టెండరు ప్రకటన

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, ఇస్కపల్లి గ్రామపంచాయతీలో 1978-79 సంవత్సరమునకు ఈ క్రింద నుదహరించిన సామగ్రి సప్లయి చేయుటకును మరియు ఆఫీసుకట్టు ప్రహరీ నిర్మించుటకున్ను తే 28—2—1978 ది మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సీలువేయబడిన టెండర్లు పంచాయితి సర్పంచ్‌గాని లేక వారిచే నుత్తరవుపొందిన వారిచేగాని పంచాయితి కార్యాలయమువద్ద తీసుకొనబడును. అదేరోజున సా. 3-15 గంటలకు టెండర్లు తెరవబడును. షెడ్యూలుకు సంబంధించిన దస్తావేజులు ఆఫీసు పనిచేయుకాలములో పరిశీలించవచ్చును.

వ. నెం	వివరములు	ధరావత్తు
1)	1978-79 సంవత్సరమునకు విద్యుచ్ఛక్తి వీధిదీపములకు కావలసిన సామగ్రి సప్లయిచేయుటకు	రు 50-00
2)	1978-79 సంవత్సరమునకు పంచాయితికి అవసరమైన సున్నము, బ్లీచింగ్‌పౌడరు, ఫినాయిలు సప్లయిచేయుటకు	రు 25-00
3)	పంచాయితి ఆఫీసుకు ప్రహరీగోడ నిర్మించుటకు ఎస్టిమేటు రు 5000 లు,	రు 250-00

కె నాగేశ్వరరావు

సర్పంచ్- ఇస్కపల్లి గ్రామపంచాయతి

పడుగుపాడు గ్రామపంచాయతి

టెండరు నోటీసు


పడుగుపాడు గ్రామపంచాయతీలో ఈ క్రింది పనులు చేయుటకు ఆయాపనులకు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించిన రిజిష్టరు కాంట్రాక్టర్ల వద్దనుండి తే 28-2-78 ది సాయంకాలం 3 గంటల లోపల ఈ క్రింద సంతకము చేసినవారిచే సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసులో పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం,	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు మొత్తం
1)	చిన్నపడుగుపాడులో యం. మురళీకృష్ణ యింటి వద్దనుండి ఆర్. యఫ్. రోడ్డువరకు సైడుకాలువ నిర్మించుట-	రు 8000	రు 400
2)	చిన్నపడుగుపాడులో యం. గోపాలం ఇంటినుండి ఆర్. యఫ్ రోడ్డువరకు సైడుకాలువ నిర్మించుట	రు 8000	రు 400
3)	చింతచెట్టువద్దనుండి రైల్వేగేటువరకు బి. టి. రోడ్డునకు ప్రత్యేకమైన రిపేర్లు చేయించుట-	రు 5000	రు 250
4)	పంచాయతీ ఆఫీసు లోగిలిలో పఠనమందిరము నిర్మించుట-	రు 5000	రు 250
5)	టీచర్ రామయ్య యింటివద్దనుండి కాటంరెడ్డివారి మెయిన్‌వీధివరకు సైడుకాలువ నిర్మించుట-	రు 4600	రు 230
6)	ఆర్ నారాయణగారి యింటివద్దనుండి వి. రామయ్య యింటివరకు సైడుకాలువ నిర్మించుట-	రు 3700	రు 185
7)	షేక్ న్యాంతుల్లా యింటివద్దనుండి మస్తానయ్య యింటివరకు సైడుకాలువ నిర్మించుట-	రు 3300	రు 165
8)	కృష్ణా రైసుమిల్లుకు వుత్తరపువైపువీధిలో సైడు కాలువ నిర్మించుట-	రు 3800	రు 190

పి. సుబ్బారెడ్డి.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పడుగుపాడు గ్రామపంచాయతి

నాగరికంగా ఉన్నతస్థాయిలో నివసించేందుకు నూతనమైనది, చౌకైనది పరిచయంచేస్తున్నాం



NOVOPAN PARTICLEBOARD

నోవోప్యాన్ కొయ్యనూగు పలకలు (పార్టికల్ బోర్డు)

కొయ్య నూగుతో తయారై, దళాలుగాపేర్చి రెండు వైపులా అందచందాలతో డిజైన్లను ముద్రించి, అనేక రూపాలకో మీకు ప్రసాదించడం జరుగుతూంది. ఈ పలకలు దిళ్ళ విడి కాలుగా చలువరాతి లావణ్యంతో, పూలరంగులతో 6 మిల్లి మీటర్ల మందంనుండి 60 మి. మీ. మందంవరకు పలకలు తయారౌను! మీకు ఇప్పుడు ఫర్నిచర్ సప్లయిచేసేవారివద్ద, కొయ్యపనివారివద్ద దొరికే దళాల పలకలు ధర ఎక్కువ. ఒక వైపే లావణ్యం వుంటుంది. కాని ఈ నూతనపలకాలు రెండు వైపులా లావణ్యంకలిగి 66 శాతం తక్కువధరకు లభ్యమౌతుంది కదా! అతిమృదువుగా, నునువుగా, అందంగా నోవోప్యాన్ నూగుపలకలు తయారౌతాయి. గృహోల్లో అలంకరణకు దోవదంగా వుంటాయి. దుస్తులువేసే వార్డురోబులు, బల్లలు, క్యాబినెట్ పెట్టెలు, కర్టన్ల భాగించే తెరలు, గోడలపై అలంకరణంగా తీర్చేపలకలు, ఆల్మెరా తలుపులు; నోవోప్యాన్‌తో తయారు చేయడం అతిసులువు. అందాంగూర్చడ్తూ, మాచేందుకు యింపు సొంపుల చేకూర్చుతుంది. ఇవ్వడుదొరికే సామగ్రికన్నా సలిసు బహు మిక్కుటమైన సౌందర్యం చేకూర్చుతుంది.

స్విట్జర్‌లాండులోని ఫార్మి సంస్థ తయారుచేసిన మమ్మడి దళాలుగల నోవోప్యాను ఇండియాలో అవతరించింది. నోవోప్యాన్ కంపెని ఒక్కటే భారతదేశంలోవుంది, ఈ ఫార్మి యాంత్రిక కార్యకలాపం ఈ నోవోప్యాన్ కంపెనికే ప్రత్యేకంగా దక్కింది. మరెవ్వరు ఈ పరకును చేయలేరు.

నోవోప్యాన్ ఎట్లా ఉత్తమమైంది

మమ్మడిగా దళాలనుపేర్చి, ఫార్మి యాంత్రికంగా తయారౌతుంది. ఈ తయారీకి అధునాతనమైన జర్మని సాంకేతిక విజ్ఞానం తోడ్పాటు చేకూరింది. ఈ యాంత్రికకలాపం భారత దేశానికి తగినట్టుగా, ఇక్కడి ముడికొయ్య సరుకును భావనచేసి నోవోప్యాన్ తయారౌతున్నది. జర్మనీదేశ తయారీస్థాయికి సరితూగగల మేలును చేకూర్చుకుంది.

ఈనాడు భారతదేశంలో దొరికే ఇతర కొయ్యపలకలకన్నా, నోవోప్యాన్ అతిరావణ్యంగా సృజికాన్నిబోలినరూపాన్ని తిర్చుకుంటుంది. పై మెరుగు, గట్టితనంలో బలాఢ్యత, వైశాల్యబలంలో ఉత్తమంగా తయారౌతుంది.

పారిశ్రామిక కారాగారంలో, దళాలను నూతనపద్ధతిలో ప్లాస్టిక్ ఉపరితలాలను అంటించి అణచి రెండువైపుల నాణ్యంగా తయారౌతుంది.

ఈ పరిశ్రమ ఉద్యమం

నోవోప్యాన్ ఇండియా లిమిటెడ్ మూలధనం అయిదు న్నరకోటిరూపాయలు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆర్థికసహాయంతో తోడ్పడింది. ఈ తోడ్పాటుతో సంవత్సరానికి 19,000 క్యూబిక్ మీటర్ల కొయ్య నూగు పలకలను తయారుచేస్తుంది. ఈ ఉత్పత్తి ఆధునికంగా, మన దేశంలో మనతమమైంది.

అతి విస్తారమైన, విన్నతగిన మార్కెట్

సరకు అమ్మకానికి మార్కెటు మనదేశంలో సువిస్తారంగావుంది. ఇండియా ప్లానింగు కమీషన్ అంచనాప్రకారం ప్రతిసంవత్సరం కొత్తకొయ్య ప్లయివుడ్ ఉత్పత్తి తగ్గుచున్నది. 1980 నాటికి కొత్తకొయ్య 1.40 బిలియన్ల క్యూబిక్ మీటర్లు, ప్లయివుడ్ 1.80 బిలియన్ల క్యూబిక్ మీటర్లు మాత్రమే ఉత్పత్తి చేయగల్గుతుందట. కాని నోవోప్యాన్ ఈ కొరతను పంపూర్ణం చేయగలదమేకాకుండా, సులీసుగా భారతదేశానికి అనుగుణంగా నాణ్యమైన సరకును ఉత్పత్తిచేయగలదు.

నోవోప్యాన్‌కు మార్కెటు ర్జితమైవుంది. ఈ కంపెని ఉత్పత్తిఅంతా ముందుగానే కొనగోలై దని కాదండడం కేవలం ఊహాదాదు; సత్యం.

ఇంకా వివరాలుకావాలంటే —

నోవోప్యాన్ ఇండియా లిమిటెడ్

చంద్రలోక బిల్డింగ్స్, 111 సరోజినీదేవి రోడ్డు,

సికింద్రాబాద్-500 003.

నోవోప్యాన్-విశ్వవిజేత!

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore (A. P.)